



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

లోపలి పేజీల్లో..

**‘సంతోషంగా ఉంది.. గర్వంగానూ ఉంది’**
ఏపీ పర్యటనపై ప్రధాని మోదీ ట్వీట్

**విక్షిత్ భారత్‌కు ఏపీ శక్తిస్వరూపం: మోదీ**

**దేశ రక్షకులకు వందనం**
ఎన్ఎస్‌జీపై సీఎం చంద్రబాబు ట్వీట్

**మోదీతో కలిసి మల్లన్న దర్శనం..**
నా అదృష్టం: సీఎం

**మోదీజీ.. ధన్యవాదాలు**
కేంద్ర ప్రాజెక్టులకు శ్రీకారంపై ముఖ్యమంత్రి ట్వీట్

**మీరు ‘బిహార్’ను గెలిచారు: మోదీ**
మీ ప్రేమే.. మాకు ప్రేరణ: సీఎం

**జీఎస్టీపై సూపర్ ప్రచారం**
- వివిధ పోటీల ద్వారా యువతకు అవగాహన
- మంత్రి లోకేష్‌కు ప్రధాని మోదీ ప్రశంస
- కృతజ్ఞతలు తెలిపిన మంత్రి



# స్వర్ణాంధ్రతో.. వికసిత్ భారత్ సాకారం

- గూగుల్‌రాకతో ప్రపంచమంతా ఏపీవైపు చూపు
- ఆత్మనిర్భర్ భారత్‌కు సరికొత్త శక్తిరూపంగా ఏపీ
- భారత ఉత్పత్తి కేంద్రంగా అవతరిస్తోన్న ఆంధ్ర రాష్ట్రం
- చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలోనే రాష్ట్రాభివృద్ధి
- లోకేష్ సారధ్యంలో పండువలా జీఎస్టీ సంస్కరణల ప్రచారం
- సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్’ సభలో ప్రధాని మోదీ ఉద్ఘాటన
- ఏపీలో రూ.13,429 కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టిన ప్రధాని

వివరాలు 2లో..



## ఏపీలో రూ.13,429 కోట్ల కేంద్ర ప్రాజెక్టులు

- ◆ రూ.9,449 కోట్ల విలువైన 5 ప్రాజెక్టులకు శంకుస్థాపనలు
- ◆ రూ.1704 కోట్ల విలువైన 8 అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు
- ◆ రూ.2276 కోట్ల విలువైన 2 ప్రాజెక్టులు జాతికి అంకితం
- ◆ విద్యుత్, రైల్వే, రహదార్లు, పారిశ్రామిక, రక్షణ రంగాలకు కొత్త ఊపు

4

## ప్రగతిపథం.. స్వదేశీ!

- ❑ ప్రపంచ టారిఫ్‌ల సవాళ్లకు మోదీ నిర్ణయమే నినాదం
- ❑ మోదీ విజయం.. భారత్ విజయం.. అదే మన విజయం
- ❑ 21వ శతాబ్దపు ప్రగతిశీల నేత నరేంద్ర మోదీ
- ❑ కేంద్ర సహకారంతోనే రాష్ట్రానికి పెట్టుబడుల వరద
- ❑ జీఎస్టీ 2.0తో ప్రజలకు పొదుపు.. బతుకు భరోసా
- ❑ త్వరలో రాయలసీమకు హైకోర్టు బెంచ్
- ❑ ‘సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్’ సభలో సీఎం చంద్రబాబు
- ❑ మోదీతో కలిసి శ్రీశైల మల్లన్నను దర్శించిన ముఖ్యమంత్రి

3



7 శ్రీశైలం మల్లన్న సేవలో ప్రధాని

ఛత్రపతి శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించిన ప్రధాని 8

## ఏపీ వంటకాలే కాదు.. పెట్టుబడులు కూడా ఘాటే

- పొరుగువారిలో మంట మొదలయింది
- ఎక్స్‌లో మంత్రి లోకేష్

11



### ప్రభుత్వ కొనసాగింపుతోనే..

## నెం.1గా ఏపీ

- నమో అంటే విక్టరీ, ఏది తలపెట్టినా విజయమే
- మోదీ 3సార్లు ప్రధాని కాబట్టే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్
- ఆంధ్రప్రదేశ్‌కు అన్నివిధాలా ప్రధాని మోదీ సహకారం
- డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్‌తో ఏపీలో అభివృద్ధి పరుగులు
- జీఎస్టీ సంస్కరణలతో రాష్ట్ర ప్రజలకు రూ.8వేల కోట్ల లబ్ధి
- కర్నూలు సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ సభలో మంత్రి లోకేష్

5

చైతన్యరథం




# స్వర్ణాంధ్రతో.. వికసిత్ భారత్ సాకారం

- గూగుల్‌రాకతో ప్రపంచమంతా ఏపీవైపు చూపు
- ఆత్మనిర్భర్ భారత్‌కు సరికొత్త శక్తిరూపంగా ఏపీ
- భారత ఉత్పత్తి కేంద్రంగా అవతరిస్తోన్న ఆంధ్ర రాష్ట్రం
- చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలోనే రాష్ట్రాభివృద్ధి
- లోకేష్ సారధ్యంలో పండువలా జీఎస్టీ సంస్కరణల ప్రచారం
- సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' సభలో ప్రధాని మోదీ ఉద్ఘాటన
- ఏపీలో రూ.13,429 కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టిన ప్రధాని

కర్నూలు (చైతన్య రథం): వికసిత్ ఏపీతోనే వికసిత్ భారత్ లక్ష్యం సాకారమవుతుందని ప్రధాని నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించినప్పుడే జీఎస్టీ సంస్కరణలకు సార్థకత చేకూరుతుందని పిలుపునిచ్చారు. వికసిత్ భారత్, ఆత్మనిర్భర్ భారత్‌వంటివి సాకారం కావడంలో ఏపీ కీలక పాత్ర పోషిస్తుందని ప్రధాని స్పష్టం చేశారు. ఏపీ యువత ఎంతో చైతన్య కలిగినవారని... సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వంటివారి నేతృత్వంలో ఏపీ అభివృద్ధి పథంలో వెళ్తోందని... కేంద్రం కూడా పూర్తిగా ఆంధ్రప్రదేశ్‌కు సహకరిస్తుందని ప్రధాని వెల్లడించారు. సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ బహిరంగ సభ గురువారం నన్నూరు చెక్‌పోస్ట్ సమీపంలో పెద్దఎత్తున జరిగింది. శ్రీశైలంలో మల్లిఖార్జునస్వామి, భ్రమరాంబ అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ప్రధాని కర్నూలు చేరుకున్నారు. జీఎస్టీ బచత్ ఉత్సవ్‌పై ఏర్పాటు చేసిన బహిరంగ సభా వేదికకు చేరుకున్న ప్రధానికి మంత్రులు, ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు. హెలీప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఓపెన్ టాప్ జీపులో ప్రజలకు అభివాదం చేస్తూ వేదికపైకి చేరుకున్నారు. ఓపెన్ టాప్ జీపులో ర్యాలీగా వచ్చిన ముగ్గురు నేతలకు భారత్ మాతాకీ జై అంటూ మువ్వెన్నల జెండాలతో ప్రజలు స్వాగతం పలికారు. బహిరంగ సభలో జీఎస్టీ సంస్కరణలపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ... "ఆంధ్రప్రదేశ్ శాస్త్ర సాంకేతికంగా అభివృద్ధి చెందిన ప్రాంతం. యువత ఎంతో చైతన్యవంతులు. ఏపీలో విజన్ ఉన్న చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లాంటి నేతలున్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం ఉంది. గత 16 నెలల్లో డబుల్ ఇంజన్ సర్కారువల్ల ఏపీలో ప్రగతి వేగంగా జరుగుతోంది. ఢిల్లీ, అమరావతిలు రెండూ అభివృద్ధి దిశగా వేగంగా ముందుకెళ్తున్నాయి. దేశ ఆర్థిక విప్లవానికి ఆంధ్రప్రదేశ్ కీలక ప్రాంతంగా మారింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి దిశగా నడుస్తోంది. భారత్ దేశంతోపాటు ఆంధ్రప్రదేశ్ ప్రగతి వేగాన్ని ప్రపంచం గమనిస్తోంది. గూగుల్‌లాంటి ఐటీ దిగ్గజం ఏపీలో అతిపెద్ద పెట్టుబడిని ప్రకటించింది. దేశపు తొలి అతిపెద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కేంద్రం విశాఖలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అమెరికా వెలుపల భారీ పెట్టుబడితో ఏపీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్ పెడుతున్నట్టు గూగుల్ సీఈఓ నాతో చెప్పారు. డేటా సెంటర్, ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్‌లాంటి అత్యాధునిక మౌలిక సదుపాయాలు ఈ కేంద్రంలో ఏర్పాటు కాబోతున్నాయి. ప్రపంచ దేశాలను కలుపుతూ వేయనున్న సబ్ సీ కేబుల్ ద్వారా తూర్పుతీరం బలోపేతం కానుంది. విశాఖలో ఏర్పాటు కానున్న కనెక్టివిటీ హబ్ భారత్‌కే కాదు ప్రపంచానికీ సేవలందిస్తుంది. ఈ విషయంలో సీఎం చంద్రబాబు విజన్‌ను అభినందిస్తున్నాను. 21వ శతాబ్దపు మాన్యుఫాక్చరింగ్ కేంద్రంగా ప్రపంచ దేశాలు భారత్‌వైపు చూస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారత్ ఉత్పత్తి కేంద్రంగా రూపు దిద్దుకుంటోంది. ఆత్మనిర్భర్ భారత్‌లో ఏపీ కీలకంగా మారింది" అని ప్రధాని అన్నారు.

### ఏపీ ప్రగతిని కాంగ్రెస్ నాశనం చేసింది

"కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్ ప్రగతిని నాశనం చేశాయి. ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో ఏపీ ప్రగతి ద్వారాలు తెరుచుకుని వేగంగా అభివృద్ధివైపు అడుగులు వేస్తోంది. దేశ ప్రగతికి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చాలా కీలకం. రాయలసీమ అభివృద్ధితోనే ఏపీ అభవృద్ధి ముడిపడివుంది. కర్నూలులో ప్రారంభించిన ప్రాజెక్టులు రాయలసీమ ప్రాంత ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరుస్తాయి. పారిశ్రామిక అభివృద్ధి వేగంగా జరుగుతుంది. ఏపీ వేగవంతమైన అభివృద్ధి కోసం కొప్పర్తి -ఒర్వకల్ పారిశ్రామిక నోడ్ల ద్వారా వచ్చే పెట్టుబడులతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. రాయలసీమలోని ప్రతి జిల్లాలోనూ ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయి. ఆత్మనిర్భర్ భారత్‌కు సరికొత్త శక్తిగా ఏపీ తయారవుతోంది. కృష్ణా జిల్లా నిమ్మకూరులో రక్షణ రంగానికి చెందిన నైట్ విజన్ గాగుల్స్, క్షిపణుల సెన్సార్లు, డ్రోన్ గార్డులను తయారు చేసే సంస్థ ఏర్పాటు కావడం ముదావహం. రక్షణరంగ ఉత్పత్తుల ఎగుమతులు కూడా చేసేందుకు ఆస్కారం ఇస్తుంది. ఆపరేషన్ సింధూర్‌లో దేశంలో తయారైన ఉత్పత్తుల బలం ఏమిటో చూశాం. కర్నూలును భారత్ డ్రోన్ హబ్ తయారు చేయాలని ఏపీ నిర్ణయించటం సంతోషం. ఆపరేషన్ సింధూర్ ద్వారా డ్రోన్ల పనితీరు ఏమిటో తెలియచెప్పింది. డ్రోన్ల తయారీ ద్వారా కర్నూలు భారత్‌కు గర్వకారణంగా నిలుస్తుంది" అని ప్రధాన నరేంద్రమోదీ స్పష్టం చేశారు.

### ప్రారంభించిన ప్రాజెక్టులు ప్రగతికి మార్గాలు

"ఈ ప్రాజెక్టులన్నీ రాష్ట్రంలో కనెక్టివిటీ బలోపేతం కావటంతోపాటు పరిశ్రమలను బలోపేతం చేస్తాయి. ఈ ప్రాజెక్టులతో కర్నూలుతో పాటు పరిసర ప్రాంతాలకు ప్రయోజనం కలుగుతుంది. దేశానికైనా, రాష్ట్రానికైనా ఇంధన భద్రత అవసరం. ప్రస్తుతం 3 వేల కోట్ల విలువైన ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులను ప్రారంభించాం. తద్వారా దేశ ఇంధన సామర్థ్యం పెరుగుతుంది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు బ్లాక్ అవుట్‌లాంటి విద్యుత్ సంక్షోభాలు వచ్చాయి. తలసరి విద్యుత్ వినియోగం 1000 యూనిట్లకంటే తక్కువే ఉంది. చాలా గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు కూడా లేని పరిస్థితి. ఇప్పుడు క్లీన్ ఎనర్జీనుంచి మన అవసరాలకు తగినంత ఉత్పత్తిలో రికార్డులు సృష్టిస్తున్నాం. 1400 యూనిట్ల తలసరి విద్యుత్ వినియోగం ఇప్పుడు దేశంలో ఉంది. తగినంత విద్యుత్ దేశ ప్రజలకు లభ్యమవుతోంది. శ్రీకాకుళంనుంచి ఆంగుల్ వరకూ గ్యాస్ పైప్ లైన్‌ను జాతికి అంకితం చేశాం. 20 వేల సిలెండర్ల సామర్థ్యంతో ఇండేన్ బాటిలింగ్ ప్లాంట్‌ను చిత్తూరులో ప్రారంభించాం. మల్టీమోడల్ ఇన్ఫ్రా ప్రాజెక్టులతో కనెక్టివిటీ పెంచుతున్నాం. సబ్బవరం నుంచి షీలానగర్ వరకూ కొత్త హైవేతో కనెక్టివిటీ పెరిగింది. రైల్వే రంగంలో కొత్త యుగం ప్రారంభమైంది. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందేలా ప్రాజెక్టులను ప్రారంభించుకున్నాం. స్వాతంత్ర్యం సాధించి వందేళ్లు పూర్తైన 2047నాటికి దేశం వికసిత్ భారత్‌గా తయారవుతుంది. వికసిత్ భారత్ 2047 సాధన సంకల్పానికి స్వర్ణాంధ్ర లక్ష్యం మరింత బలం అందిస్తుంది" అని మోదీ వెల్లడించారు.

### ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం

"పౌరుల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలనేది ఎన్డీఏ ప్రభుత్వ నినాదం. ఈజ్ ఆఫ్ లివింగ్ అనే అధ్యాయం దేశంలో ప్రారంభమైంది. ప్రజల జీవితాలను సులభతరం చేసే సంకల్పంతో ఎన్డీఏ పని చేస్తోంది. 12 లక్షల ఆదాయం ఉన్న ప్రతీ ఒక్కరికీ పన్నులేకుండా చేశాం. వృద్ధుల కోసం ఆయుష్మాన్ భారత్‌లాంటి సదుపాయాలు కల్పిస్తున్నాం. సరిగ్గా నవరాత్రి ముందు జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి తీసుకువచ్చాం. ప్రజలపై పన్నుల భారం తొలగించాం. మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో జీఎస్టీ పొదుపు ఉత్సవాన్ని పండుగలా చేసుకున్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పేరిట కార్యక్రమాలు చేపట్టటం అభినందనీయం. ఈ జీఎస్టీ సంస్కరణలవల్ల రూ.8 వేల కోట్లమేర ప్రజలకు ఆదా అవటం సంతోషం. కానీ ఆ ప్రయోజనాలు అందరికీ అందాల్సి ఉంది. అప్పుడే అది సఫలమైనట్టు. 21వ శతాబ్దం భారత దేశానిది. 140 కోట్లమంది భారతీయులది" అని ప్రధాని అన్నారు.

### శ్రీశైల దర్శనం ఆనందాన్నిచ్చింది

"ఢిల్లీనుంచి నేరుగా కర్నూలు ఎయిర్ పోర్టుకు చేరుకున్న ప్రధాని నరేంద్ర మోదీకి గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సహా... వివిధ ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. కర్నూలు ఎయిర్ పోర్టునుంచి సీఎం, డిప్యూటీ సీఎంలతో కలిసి శ్రీశైల దేవస్థానానికి హెలీకాప్టరులో మోదీ వెళ్లారు. దేవస్థానంలో కొలువైన శ్రీశైల భ్రమరాంబిక, మల్లిఖార్జున స్వామిని ప్రధాని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీశైల క్షేత్రం విశేషాలను ప్రధాని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రధానికి వేదాశీర్వచనాలిచ్చి... తీర్థ ప్రసాదాలు అందించారు. తర్వాత ఛత్రపతి శివాజీ ధ్యాన మందిరాన్ని ప్రధాని సహా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సందర్శించారు. అక్కడున్న శిల్పాలను, చిత్రపటాల్లోని విశేషాలను ప్రధానికి నిర్వాహకులు వివరించారు. అనంతరం భ్రమరాంబిక గెస్ట్‌హౌసులో ప్రధాని భోజన విరామం తీసుకున్నారు. తర్వాత హెలీకాప్టర్ ద్వారా కర్నూలులో సూపర్ సేవింగ్స్-సూపర్ జీఎస్టీ బహిరంగ సభ ప్రాంగణానికి చేరుకున్నారు. సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ ప్రచారంలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన స్కూలు విద్యార్థులు అందించిన చిత్రపటాన్ని ప్రధాని అందుకున్నారు. రాయలసీమ ప్రాంతంలో కొలువైన అహోబిలం నర్సింహస్వామి, మహా నందీశ్వరుడు, మంత్రాలయం రాఘవేంద్ర స్వామి ప్రాశస్త్యాన్ని ప్రధాని తన ప్రసంగంలో గుర్తు చేసుకున్నారు. ద్వాదశ జ్యోతిర్లింగాలలో తొలి జ్యోతిర్లింగం ఉన్న సోమనాథ్ ఆలయం ఉన్న గుజరాత్‌లో తాను జన్మించానని.. విశ్వనాథుడి భూమి వారణాసిలో సేవచేసే అవకాశం దక్కిందన్నారు. రెండో జ్యోతిర్లింగం శ్రీశైల మల్లిఖార్జున స్వామిదని.. ఇప్పుడు శ్రీశైలంవచ్చి మల్లిఖార్జున స్వామి వారి ఆశీర్వచనాలు తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఛత్రపతి శివాజీ ధ్యాన మందిరాన్ని దర్శించానని ఛత్రపతి శివాజీ, అల్లమ్మ ప్రభు, అక్కమహాదేవిలాంటి శివభక్తులకు ప్రణామాలు తెలిపారు. ఉయ్యాలవాడ నర్సింహారెడ్డిలాంటి ధీరులకు నమస్కారం చేస్తున్నానని ప్రధాని అన్నారు. ఈ సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో గవర్నర్ ఎస్ అబ్దుల్‌నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ, మంత్రి నారా లోకేష్ సహా పలువురు కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రగతిపథం.. స్వదేశీ!




- ప్రపంచ టారిఫ్‌ల సవాళ్లకు మోదీ నిర్ణయమే నినాదం
- మోదీ విజయం.. భారత్ విజయం.. అదే మన విజయం
- 21వ శతాబ్దపు ప్రగతిశీల నేత నరేంద్ర మోదీజీ
- కేంద్ర సహకారంతోనే రాష్ట్రానికి పెట్టుబడుల వరద
- జీఎస్టీ 2.0తో ప్రజలకు పొదుపు.. బతుకు భరోసా
- త్వరలో రాయలసీమకు హైకోర్టు బెంచ్
- 'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' సభలో సీఎం చంద్రబాబు
- మోదీతో కలిసి శ్రీశైల మల్లన్నను దర్శించిన ముఖ్యమంత్రి

కర్నూలు (చైతన్య రథం): కేంద్రం, రాష్ట్రంలోని ఎన్డీఏ డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఏపీకి రెట్టింపు ప్రయోజనాలు దక్కుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రధాని మోదీ సహకారంతోనే రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు వస్తున్నాయని సీఎం స్పష్టం చేశారు. గురువారం కర్నూలులో ఏర్పాటు చేసిన సూపర్ జీఎస్టీ –సూపర్ సేవింగ్స్ బచత్ ఉత్సవ్ బహిరంగ సభలో సీఎం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో దేశ ప్రగతి వేగాన్ని పెంచటంలో ప్రధాని మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారని సీఎం ప్రశంసించారు. ముఖ్యమంత్రిగా.. ప్రధానిగా 25 ఏళ్ల ప్రజాసేవ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపారు. అత్యంత అంకిత భావంతో దేశానికి సేవలందిస్తున్న మోదీ ఓ విశిష్టనేతగా కొనియాడారు. సరైన సమయంలో సరైనచోట సరైన నేతగా ప్రధాని స్థానంలో మోదీ ఉన్నారని.. ఆయన 21వ శతాబ్దపు నేతగా సీఎం చంద్రబాబు అభివర్ణించారు. విరామాన్ని విస్మరించి ప్రజాసేవకే మోదీ అంకితమయ్యారని, తాను చూసిన ప్రధానుల్లో మోదీ అత్యంత ప్రగతిశీల నేత అని పేర్కొన్నారు. దేశాభివృద్ధికి ఆయన కీలకమైన సంస్కరణలు తీసుకువచ్చారని.. తద్వారా ప్రపంచవ్యాప్తంగా భారత్ అగ్రస్థానానికి చేరుకుంటోందన్నారు. 11 ఏళ్ల క్రితం 11వ స్థానంలో ఉన్న భారతదేశం.. ప్రధాని మోదీ సంకల్పంతో ఇప్పుడు 4వ స్థానానికి చేరిందని... వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా 2047కు దేశం సూపర్ పవర్‌గా మారడం ఖాయమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. సైనికపరంగా భారతదేశ సత్తాను ప్రపంచానికి చాటడానికి మోదీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ఒక్కటి చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు.

**జీఎస్టీ సంస్కరణలతో ప్రజలందరికీ లాభమే**

ఒకే దేశం –ఒకే పన్ను –ఒకే మార్కెట్ నినాదంతో వచ్చిన జీఎస్టీ పన్ను విధానంలో ప్రస్తుత సంస్కరణలవల్ల 99శాతం వస్తువులు సున్నానుంచి 5 శాతం పన్ను పరిధిలోకి వచ్చాయని.. తద్వారా అన్ని వస్తువుల ధరలు తగ్గాయని సీఎం స్పష్టం చేశారు. జీఎస్టీ 2.0తో పన్నులు తగ్గి పేదలు, మధ్యతరగతికి గణనీయంగా ఉపశమనం కలిగిందని అటు వ్యాపారులు, ఎంఎస్ఎంఈ వర్గాలకూ ప్రయోజనం చేకూరుతోందని స్పష్టం చేశారు. విద్యార్థులు, రైతులు, చిరుద్యోగులు, చిరు వ్యాపారులు, వృద్ధులు, కూలీలు, కార్మికులు ఇలా అన్ని వర్గాలకూ లబ్ది కలిగించేలా సంస్కరణలున్నాయని సీఎం పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రతి కుటుంబానికీ రూ.15 వేల వరకూ ఆదా అవుతుందన్నారు. దసరానుంచి దీపావళి వరకూ జీఎస్టీ సంస్కరణల్ని పండుగలా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో ఇప్పటివరకూ 98 వేల ఈవెంట్లు నిర్వహించి అవగాహన కల్పించామన్నారు. జీఎస్టీ బచత్ ఉత్సవ్ కాస్తా ఇవాళ భరోసా ఉత్సవ్‌గా మారిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రానికి డబుల్ ప్రయోజనాలు కలుగుతున్నాయని సీఎం అభిప్రాయపడుతూ.. సూపర్ సిక్స్ పథకాలు, సూపర్ జీఎస్టీతో ప్రజలకు సూపర్‌గా పొదుపు సాధ్యమైందని చంద్రబాబు అన్నారు.

**స్వదేశీ మంత్రమే బ్రహ్మాస్త్రం**

ప్రపంచ మార్కెట్లను ప్రభావితం చేస్తున్న టారిఫ్‌లను ఎదుర్కొనేందుకు ప్రధాని మోదీ ఇచ్చిన స్వదేశీ పిలుపే తారక మంత్రం అవుతుందని సీఎం అన్నారు. స్వదేశీ పిలుపును అందిపుచ్చుకుని సెమీ కండక్టర్లనుంచి శాటిలైట్ల వరకూ చిప్‌ల నుంచి షిప్పుల వరకూ ఏపీలోనే ఉత్పత్తి చేసేలా కార్యాచరణ చేపట్టామన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మెగా డీఎస్సీ, పీఎం కిసాన్–అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి, తల్లికి వందనం, దీపం-2.0, పెన్షన్ల పంపిణీవంటి సంక్షేమ పథకాలను కేంద్ర సహకారంతోనే సూపర్ హిట్ చేశామని ముఖ్యమంత్రి వెల్లడించారు. రాష్ట్రానికి 16 నెలలుగా ప్రధాని మోదీ అందిస్తోన్న సాయాన్ని మరువలేమన్నారు. కేంద్రం సహకారంతో అమరావతిని నిలబెట్టామని, పోలవరాన్ని గాడిన పెట్టామని, విశాఖ ఉక్కును బలోపేతం చేశామన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అత్యధిక పెట్టుబడులు సాధిస్తోందని.. విశాఖలో ఆర్సెలార్ మిట్టల్, 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ఏఐ డేటా హబ్ వస్తోందని, నెల్లూరులో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ రిఫైనరీ వస్తోందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. రాయలసీమకు త్వరలో హైకోర్టు బెంచ్ రాబోతోందని వెల్లడిస్తూ.. రాయలసీమలో స్టీల్, స్పేస్, డిఫెన్స్, ఏరో స్పేస్, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్స్‌తయారీ, గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, సిమెంట్ పరిశ్రమలు వస్తున్నాయన్నారు. వీటితోపాటు సెమీ కండక్టర్ యూనిట్, క్వాంటం వ్యాలీ రావడానికి కారణమైన ప్రధానికి రాష్ట్రం తరపున ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు.

## మోదీతో కలిసి మల్లన్న దర్శనం..

### నా అదృష్టం: సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): ప్రగతిశీల నాయకుడు, ప్రధాని నరేంద్రమోదీతో కలిసి అత్యంత పవిత్రమైన, ప్రతిష్టాత్మకమైన శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామిని దర్శించుకోవడం తన అదృష్టంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. మోదీతో కలిసి మల్లన్నను దర్శించుకున్న అనంతరం ఎక్స్ వేదికగా ఉద్వేగభరిత పోస్టు పెడుతూ.. "శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల దేవస్థానంలో ప్రధాని నరేంద్రమోదీతో కలిసి ప్రార్థనలు చేయడం నా అదృష్టం. ఈ పవిత్ర ఆలయం ఎంతో ప్రత్యేకం. దేశంలో జ్యోతిర్లింగం, శక్తిపీఠం కలిసి ఒకే ప్రాంగణంలో ఉండటం. భారతదేశంలోనే ప్రత్యేకతను సంతరించుకుంది. అలాంటి అత్యంత పవిత్ర ఆలయంలో ప్రధాని మోదీతో కలిసి భ్రమరాంబ, మల్లికార్జునులను దర్శించుకోవడం ఆనందంగా ఉంది" అని పేర్కొన్నారు.

## దేశ రక్షకులకు వందనం

### ఎన్ఎస్‌జీపై సీఎం చంద్రబాబు ట్వీట్

అమరావతి (చైతన్య రథం): దేశానికి రక్షక దళంగా జాతీయ రక్షక దళం ప్రదర్శించే నిస్వార్థ నిబద్ధతకు వందనం చేస్తున్నా అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు. నేషనల్ సెక్యూరిటీ గార్డ్ 41వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. "ఎన్ఎస్‌జీలోని అన్ని దళాలల సిబ్బందికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. ప్రపంచస్థాయి, దోషరహిత దళం, ఎన్ఎస్‌జీ నిజంగా సర్వత్ర సర్వోత్తమం, సురక్ష సూత్రాలను కలిగివున్న దళం. మన దేశాన్ని కాపాడుకోవడంలో మీ ధైర్యం, క్రమశిక్షణ, నిస్వార్థ నిబద్ధతకు నేను వందనం చేస్తున్నా' అంటూ చంద్రబాబు పేర్కొన్నారు.

## 'సంతోషంగా ఉంది.. గర్వంగానూ ఉంది'

### - ఏపీ పర్యటనపై ప్రధాని మోదీ ట్వీట్

ఢిల్లీ (చైతన్య రథం): ఏపీలో పర్యటించడం ఎంతో ఆనందంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. 'సూపర్ జిఎస్టీ –సూపర్ సేవింగ్స్' భారీ బహిరంగ సభ ముగించుకుని ఢిల్లీ వెళ్లిన వెంటనే మోదీ.. పర్యటనతో తనకు కలిగిన అనుభూతిపై ఎక్స్ వేదిగా ట్వీట్ పెట్టారు. "పరిశ్రమలను బలోపేతం చేసి.. పౌరులను శక్తిమంతంచేసేలా అనేక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల కార్యక్రమంలో పాల్గొనడం ఆనందం కలిగింది. రాష్ట్రవ్యాప్తంగా కనెక్టివిటీని పెంచే కార్యక్రమంలో పాల్గొనడం గర్వంగానూ అనిపించింది. శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆశీర్వాదం పొందడం అదృష్టంగా భావిస్తున్నా. ఏపీ స్వాభిమాన సంస్కృతి భూమి.. విజ్ఞానశాస్త్రం.. ఆవిష్కరణల కేంద్రం కూడా. స్వచ్ఛశక్తి నుంచి సంపూర్ణ శక్తి ఉత్పత్తి వరకు భారత్ కొత్త రికార్డులు సృష్టిస్తోంది. దేశవ్యాప్తంగా మల్టీమోడల్ మౌలిక వసతులు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. గ్రామాలనుంచి నగరాలు, నగరాల నుంచి పోర్టుల వరకూ కనెక్టివిటీపై దృష్టి పెట్టాం. భారత్, ఏపీ వేగం, సామర్థ్యాన్ని ప్రపంచం చూస్తోంది" అంటూ ప్రధాని మోదీ ట్వీట్‌లో పేర్కొన్నారు.

## మోదీజీ.. ధన్యవాదాలు

### కేంద్ర ప్రాజెక్టులకు శ్రీకారంపై ముఖ్యమంత్రి ట్వీట్

కర్నూలు (చైతన్య రథం): కర్నూలులో 'సూపర్ జిఎస్టీ –సూపర్ సేవింగ్స్' జరుపుకున్న శుభ సందర్భంలో దాదాపు రూ.13,430 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోదీ శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉందంటూ సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రాజెక్టులకు మోదీ శ్రీకారం చుట్టిన అనంతరం ఎక్స్ వేదికపై సీఎం చంద్రబాబు పోస్టు పెడుతూ.. "ప్రాజెక్టుల శ్రీకారంతో ఏపీ ప్రజలకు, ముఖ్యంగా రాయలసీమ ప్రజలకు రెట్టింపు ఆనందాన్ని కలిగించిన రోజు. పరిశ్రమ, విద్యుత్, రోడ్లు, రైల్వేలు, రక్షణ తయారీ, పెట్రోలియం, సహజ వాయువువంటి రంగాలకు చెందిన ప్రాజెక్టులు మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలో, పారిశ్రామిక వృద్ధిని ముందుకు తీసుకెళ్లడంలో, రాష్ట్రవ్యాప్తంగా సమతుల ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ కీలక కార్యక్రమాలకు పునాది వేసినందుకు, ఈరోజు ఆంధ్రప్రదేశ్‌ను తన ఉనికితో అలంకరించినందుకు ప్రధాని నరేంద్రమోదీజీకి నా హృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు" అని పేర్కొన్నారు.



# ఏపీలో రూ.13,429 కోట్ల కేంద్ర ప్రాజెక్టులు

- రూ.9,449 కోట్ల విలువైన 5 ప్రాజెక్టులకు శంకుస్థాపనలు
- రూ.1704 కోట్ల విలువైన 8 అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు
- రూ.2276 కోట్ల విలువైన 2 ప్రాజెక్టులు జాతికి అంకితం
- విద్యుత్, రైల్వే, రహదార్లు, పారిశ్రామిక, రక్షణ రంగాలకు కొత్త ఊపు



కర్నూలు (చైతన్య రథం): కేంద్రం, రాష్ట్రంలోని ఎన్డీఏ డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఏపీకి రెట్టింపు ప్రయోజనాలు దక్కుతున్నాయన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నమ్మకాన్ని నిరూపిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ గురువారం రాష్ట్రంలో రూ.13,429 కోట్ల కేంద్ర ప్రాజెక్టులకు శ్రీకారం చట్టారు. రాష్ట్రంలో విద్యుత్, రైల్వే, జాతీయ రహదారులు, పారిశ్రామిక, రక్షణ రంగాలకు చెందిన రూ.13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రధాని శ్రీకారం చుట్టారు. వర్చువల్ విధానంలో వివిధ ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు. అలాగే ఇంకొన్నింటికి శంకుస్థాపనలు చేశారు. రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. రూ.9,449 కోట్ల విలువైన 5 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రూ.1704 కోట్ల విలువైన 8 అభివృద్ధి పనులను ప్రధాన మంత్రి ప్రారంభించారు. ఇక రూ.2276 కోట్ల విలువైన 2 ప్రాజెక్టులను ప్రధాని జాతికి అంకితం చేశారు. శంకుస్థాపనలు చేసిన వాటిలో.. రూ.2826 కోట్లతో విద్యుత్ ట్రాన్స్‌మిషన్ వ్యవస్థ, రూ.4922 కోట్లతో ఓర్వకల్లు–కొప్పర్తి పారిశ్రామిక కారిడార్, రూ.493కోట్లతో కొత్త వలస –విజయనగరం మధ్య 4వ లైన్, రూ.184 కోట్లతో పెందుర్తి –సింహాచలం నార్త్ మధ్య రైల్ ఫ్లైఓవర్ లైన్, రూ.964 కోట్లతో సబ్బవరం–షీలానగర్ జాతీయ రహదారి ఉన్నాయి. అలాగే.. రూ.82 కోట్లుతో నిర్మించిన రేణిగుంట –కడప –మదనపల్లె రోడ్డు, రూ.286 కోట్లుతో నిర్మించిన కడప –నెల్లూరు –చునియంపల్లి రోడ్లు, రూ.70కోట్లతో నిర్మించిన కనిగిరి బైపాస్ రోడ్, రూ.98 కోట్లతో నిర్మించిన గుడివాడ–నూజెండ్ల వద్ద 4లేన్ల రోడ్డు ఓవర్ బ్రిడ్జి, రూ.13కోట్లతో నిర్మించిన కల్యాణదుర్గం –రాయదుర్గం –మొలకలమూరు రోడ్డు, రూ.593కోట్లతో నిర్మించిన పీలేరు –కలసూర్ నాలుగు లేన్ల రోడ్, రూ.362కోట్లతో ఏర్పాటు చేసిన నిమ్మకూరులోని బెల్‌లో అడ్వాన్స్‌డ్ నైట్ విజన్ గ్లాసుల ఉత్పత్తి కేంద్రం, రూ.200 కోట్లతో ఏర్పాటు చేసిన చిత్తూరులోని ఇండేన్ బాట్లింగ్ ప్లాంట్‌లను ప్రధాని మోదీ వర్చ్యువల్‌గా ప్రారంభించారు. అలాగే, రూ.546కోట్లతో నిర్మించిన కొత్తవలస –కొరాపుట్ రైల్వే డబ్లింగ్ పనుల ప్రాజెక్టు, రూ.1730కోట్లతో నెలకొల్పిన శ్రీకాకుళం– అంగుల్ నాచురల్ గ్యాస్ పైప్‌లైన్ ప్రాజెక్టులను ప్రధాని మోదీ జాతికి అంకితం చేశారు.

**శ్రీశైల మల్లన్నను దర్శించిన ప్రధాని, సీఎం**

కర్నూలు విమానాశ్రయంనుంచి శ్రీశైల క్షేత్రానికి హెలికాప్టర్‌లో వెళ్లిన ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శ్రీశైల మల్లిఖార్జునస్వామిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడేవున్న శక్తిపీఠంలోని భ్రమరాంబ అమ్మవారిని దర్శించి.. వేదపండితుల ఆశీర్వచనాలు స్వీకరించారు. శ్రీశైలంలోని శివాజీ స్ఫూర్తి కేంద్రానికి ప్రధాని మోదీవెంట సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెళ్లారు. స్ఫూర్తి కేంద్రంలోని దర్బార్ హాల్, ధాన్య మందిరాన్ని ప్రధాని సందర్శించారు.



## వికసిత్ భారత్‌కు
# ఏపీ శక్తిస్వరూపం: మోదీ

ఢిల్లీ (చైతన్య రథం): వికసిత్ భారత్ సాకారం కావాలంటే –ఏపీ కీలక పాత్ర పోషించాల్సి ఉందని భారత ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. 'సూపర్ జివిఎస్టీ –సూపర్ సక్సెస్' భారీ బహిరంగ సభలో పాల్గొని.. ఏపీలో సుమారు రూ.13,480కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టిన మోదీ.. ఢిల్లీ చేరుకున్న అనంతరం స్వర్ణాంధ్ర ప్రాధాన్యతపై ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు. "వికసిత్ భారత్ సాకారం కావాలంటే ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషించాల్సి ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో రాయలసీమ కూడా అభివృద్ధి చెందడం ముఖ్యం. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉంది" అని ప్రధాని మోదీ ట్వీట్‌లో పేర్కొన్నారు. ప్రధాని మోదీ ట్వీట్‌కు సీఎం చంద్రబాబు నాయుడు రీట్వీట్ చేస్తూ.. "ప్రధాని మోదీని ఏపీ ప్రజల తరఫున రాష్ట్రానికి ఆహ్వానించే గౌరవం నాకు దక్కింది. మన ఆహ్వానాన్ని మన్నించి ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ప్రధాని హాజరయ్యారు.

మన రాష్ట్రాభివృద్ధిపట్ల ఆయన నిబద్ధత, భారత్, ప్రజలపట్ల అవిశ్రాంత అంకితభావం స్ఫూర్తిదాయకం. ఈరోజు, రాయలసీమ అభివృద్ధి, ఐక్యత మరియు సమిష్టి ఉద్దేశ్యం యొక్క శక్తివంతమైన సందేశాన్ని ప్రదర్శించింది. ఇది వికసిత్ భారత్‌లో స్వర్ణాంధ్ర ఉమ్మడి దృక్పథాన్ని ప్రతిబింబిస్తుంది. ఆంధ్రప్రదేశ్ పురోగతికి మోదీ ఉనికి, స్థిరమైన మద్దతు ఇచ్చినందుకు ప్రధానికి హృదయపూర్వక కృతజ్ఞతలు.

మోదీ నాయకత్వంలో మనమంతా సంపన్నమైన, సమ్మిళితమైన, భవిష్యత్తుకు సిద్ధంగావున్న దేశ నిర్మాణానికి కృషి చేద్దాం" అని పేర్కొన్నారు.

# మీరు 'బిహార్'ను గెలిచారు: మోదీ

## మీ ప్రేమే.. మాకు ప్రేరణ: చంద్రబాబు

*ఢిల్లీ, అమరావతి (చైతన్య రథం): 'సూపర్ జివిఎస్టీ –సూపర్ సక్సెస్' కార్యక్రమంలో భాగంగా ఏపీ పర్యటనకు వచ్చిన ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుల మధ్య ఆసక్తికరమైన ట్వీట్లు సాగాయి. పర్యటన ముగించుకుని ఢిల్లీ చేరుకున్న ప్రధాని.. సభలో బిహార్ ఎన్నికలపై చంద్రబాబు చేసిన ప్రోత్సాహక వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ ట్వీట్ చేశారు. "బీహార్‌లో ఎన్డీయే గెలుపు అవకాశాల గురించి మంచి హిందీలో మాట్లాడటం ద్వారా చంద్రబాబు నాయుడు బిహార్‌ను గెలిచారు. బీహార్ అంతటా అనేక మంది ఎన్డీయే కార్యకర్తల హృదయాలను గెలుచుకున్నారు. వీటన్నిటికీ మించి –'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్'పట్ల లోతైన నిబద్ధతను ప్రదర్శించారు" అని ఎక్స్ వేదికపై మోదీ ట్వీట్ పెట్టారు. మోదీ ట్వీట్‌కు సీఎం చంద్రబాబు రీట్వీట్ చేస్తూ.. "మీ ప్రేమ, మద్దతు.. మాకు ప్రేరణ. కలిసి మనం ఒకే భారతదేశం, గొప్ప భారతదేశం స్ఫూర్తిని బలోపేతం చేద్దాం" అంటూ ఆసక్తికరమైన మర్యాదపూర్వక సమాధానమిచ్చారు.*

## ప్రభుత్వ కొనసాగింపుతో..

# ఏపీ నెం.1 కావడం గ్యారంటీ

- నమో అంటే విక్టరీ, ఏది తలపెట్టినా విజయమే
- మోదీ 3సార్లు ప్రధాని కాబట్టే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్
- ఆంధ్రప్రదేశ్‌కు అన్నివిధాలా ప్రధాని మోదీ సహకారం
- డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్‌తో ఏపీలో అభివృద్ధి పరుగులు
- జీఎస్టీ సంస్కరణలతో రాష్ట్ర ప్రజలకు రూ.8వేల కోట్ల లబ్ధి
- కర్నూలు సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ సభలో మంత్రి లోకేష్






కర్నూలు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ అన్నా, ఇక్కడి ప్రజలు అన్నా ప్రధాని మోదీకి అపారమైన ప్రేమ.. 16నెలల్లో నాలుగుసార్లు రాష్ట్రానికి వచ్చారు.. మనం అడిగిన అన్ని కోరికలు తీరుస్తున్నారు.. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో నంబర్ 1 కావాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం.. గుజరాత్‌లో ప్రభుత్వ కొనసాగింపు వల్లే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందిందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ వేడుకల్లో భాగంగా కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు చెక్ పోస్టు సమీపంలో గురువారం జరిగిన బహిరంగ సభకు ప్రధాని మోదీ ముఖ్యఅతిథిగా హాజరుకాగా, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... స్థిరమైన అభివృద్ధి సాధించాలంటే ప్రభుత్వ కొనసాగింపు అనేది ముఖ్యం అని ఉద్ఘాటించారు. ప్రధాని నరేంద్ర మోదీ వరుసగా మూడుసార్లు ప్రధాని కావడం వల్లే ప్రపంచంలో 10వ స్థానం నుంచి 4వ అతి పెద్ద ఎకానమీగా భారత్ అభివృద్ధి చెందింది. సంక్షేమం – అభివృద్ధి ప్రజా ప్రభుత్వానికి జోడెద్దుల బండి లాంటివి. కూటమి ప్రభుత్వాన్ని కొనసాగిస్తే ఏపీ అన్ని రంగాల్లో నంబర్ 1 కావడం గ్యారంటీ. పవర్ ఫుల్ పీపుల్ మేక్స్ పవర్ ప్లేసెస్. పౌరుషాల గడ్డ ఉమ్మడి కర్నూలు జిల్లా. బ్రిటిష్ వాళ్ళను గడగడ లాడించిన ఉయ్యాలవాడ నరసింహ రెడ్డి, ముత్తుకూరు గౌడప్ప జన్మించిన గొప్ప నేల ఉమ్మడి కర్నూలు జిల్లా. కర్నూలు జిల్లా ప్రజల రాజసం కొండారెడ్డి బురుజు అని మంత్రి లోకేస్ అభివర్ణించారు.

### పేద ప్రజల ఆనందమే ప్రధానికి ముఖ్యం

సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ తో దసరా, దీపావళి కలిపి



ఒకేసారి వచ్చినట్లుగా ఉంది. అలాంటి సూపర్ పండుగను 140 కోట్ల ప్రజలకు అందించారు మన ప్రధాని నమో. పేద, మధ్య తరగతి ప్రజల పై పన్నుల భారం తగ్గించారు. ట్యాక్స్ తగ్గడం వలన ఒక్కో పేద, మధ్య తరగతి కుటుంబానికి ఏడాదికి రూ.15 వేలు మిగులుతుంది. జీఎస్టీ తగ్గించాలని నిర్ణయం తీసుకున్నప్పుడు అధికారులు ప్రభుత్వానికి వేల కోట్ల నష్టం వస్తుందని చెప్పారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినా పర్వాలేదు దేశానికి లాభం జరుగుతుందని నమో అన్నారు. నిత్యావసరాలు, విద్య, వైద్యం, వ్యవసాయం... ఇలా పేద, మధ్య తరగతి ప్రజలు ఉపయోగించే ప్రతి వస్తువుపై జీఎస్టీ తగ్గించారు. జీఎస్టీ తగ్గడంతో ప్రజలు పండగ చేసుకుంటున్నారు. పేద ప్రజల చిరునవ్వే మన నమోకి పండగ. పేద ప్రజల ఆనందమే మన నమోకి పండగ. పేదరికం లేని దేశమే మన నమో కల. జీఎస్టీ తగ్గించాలని ప్రధాని నిర్ణయం తీసుకున్న తరువాత మన ఆర్థికమంత్రి కేశవ్ వచ్చి దాదాపు రూ.8 వేల కోట్లు నష్టపోతామని ముఖ్యమంత్రి చంద్రబాబుకి చెప్పారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినా పర్వాలేదు ... పేద ప్రజలకు రూ.8 వేల కోట్ల లాభం జరుగుతుంది కదా అని సీఎం అన్నారు. నమో ఏ నిర్ణయం తీసుకున్నా అది ప్రజల మంచి కోసమే, దానికి చంద్రబాబు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారని మంత్రి లోకేష్ వివరించారు.

### ప్రధాని సాయంతోనే..

కేంద్రంలో మన నమో ... రాష్ట్రంలో మన సీబీఎన్. ఇది డబుల్ ఇంజన్ సర్కార్ కాదు.. డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్. ప్రధాని సహాయంతో విశాఖ ఉక్కును కాపాడుకున్నాం. విశాఖ లో రైల్వే జోన్ ఏర్పాటు చేసుకున్నాం. పోలవరం పనులు వేగవంతం అయ్యాయి. అమరావతి పనులు వేగంగా జరగడానికి, కర్నూలు లో హై కోర్టు బెంచ్ ఏర్పాటుకు సహకరిస్తున్నారు. ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ రాష్ట్రంలో ఏర్పాటు చెయ్యమని కంపెనీ వాళ్లను కోరినప్పుడు వాళ్లు మాకు మూడు అంశాల్లో క్లారిటీ కావాలని అడిగారు. మన ముఖ్యమంత్రి వెంటనే ప్రధానిని కలిసి చెప్పిన వెంటనే ఆయన దానికి అంగీకరించారు. నమో సహకారం వల్లే భారత్‌లో అతి పెద్ద స్టీల్ ప్లాంట్ ఆంధ్రప్రదేశ్ కు వచ్చింది. గూగుల్, స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, కొప్పర్తి, ఓర్వకల్ ఇండస్ట్రియల్ నోడ్, బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకు కేంద్రం సహకరిస్తోంది. దట్ ఈజ్ ద పవర్ ఆఫ్ డబుల్ ఇంజన్ బుల్లెట్ సర్కార్ అని మంత్రి లోకేష్ అన్నారు.

### నమో ఏది తలపెట్టినా విజయమే

నమో అంటే విక్టరీ. ఆయన ఏ కార్యక్రమం ప్రారంభించినా విజయమే. గుజరాత్ ముఖ్యమంత్రిగా, భారత దేశానికి ప్రధానిగా ప్రభుత్వాధినేతగా నమో 25 ఏళ్ళు పూర్తి చేసుకున్నారు. కష్టపడి పనిచేయడానికి ప్రత్యామ్నాయం లేదు. 25 ఏళ్లు అధికారంలో ఉన్నా మన నమో మొదటి రోజు ఎంత కష్టపడ్డారో ఇప్పటికీ అంతే హార్డ్ వర్క్ చేస్తూనే ఉన్నారు. గుజరాత్‌ను పవర్ ఫుల్ స్టేట్ గా మార్చారు. ఇప్పుడు భారత దేశాన్ని సూపర్ పవర్‌గా మారుస్తున్నారు. గతంలో ఉగ్రవాద దాడులు జరిగినప్పుడు. మన దేశ ప్రభుత్వాలు యూఎన్ దగ్గరకో, ఇతర దేశాల దగ్గరకో వెళ్లి సాయం కోరేవారు. మన నమో రూటే సెపరేటు. పెహల్గావ్‌లో నమో కొట్టిన దెబ్బకి పాకిస్థాన్ దిమ్మ తిరిగిపోయింది. అమెరికా ట్యాక్సులు పెంచితే పెద్ద పెద్ద దేశాలు కూడా వణికిపోయాయి. నమో ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాలతో ధైర్యంగా ముందుకు సాగుతున్నారు. నమోకి దేశ ప్రజలు అంటే నమ్మకం.. మనకి నమో అంటే నమ్మకం. ఆ నమ్మకమే దేశాన్ని, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తోందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## బాగా బరువు తగ్గావు..

**- మంత్రి లోకేష్‌తో ప్రధాని సరదా వ్యాఖ్య**

కర్నూలు (చైతన్యరథం): ఏపీ పర్యటనకు వచ్చిన ప్రతిసారీ మంత్రి లోకేష్‌కు ప్రధాని మోదీ ఎంతో ప్రాధాన్యత ఇస్తుంటారు. చాలా చనువుగా మాట్లాడుతుంటారు. తాజా కర్నూలు పర్యటనలోనూ మంత్రి లోకేష్‌తో ప్రధాని ఎంతో ఆత్మీయంగా మాట్లాడారు. బరువు బాగా తగ్గిపోయావంటూ మంత్రి లోకేష్‌తో ప్రధాని నరేంద్ర మోదీ సరదా వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటన కోసం గురువారం ఉదయం ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకున్న ప్రధానికి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి మంత్రి లోకేష్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లోకేష్‌తో మోదీ మాట్లాడుతూ గతసారి చూసినప్పటికంటే ఇప్పుడు చాలా బరువు తగ్గావు. త్వరలోనే మీ నాన్నలా తయారవుతావని చమత్కరించారు.



# జీఎస్టీ పొదుపు ప్రయోజనాలను
# ప్రజల్లోకి తీసుకెళ్లండి

## - వివిధ పోటీల్లో విజేతలకు మంత్రి లోకేష్ అభినందన



కర్నూలు (చైతన్యరథం): సూపర్ జీఎస్‌టీ-సూపర్ సేవింగ్స్‌పై కర్నూలు జిల్లాలోని వివిధ స్కూళ్లలో నిర్వహించిన పలు పోటీల్లో విజేతలైన విద్యార్థులను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అభినందించారు. జీఎస్టీపై నిర్వహించిన డ్రాయింగ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు గురువారం కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు చెక్ పోస్టు సభావేదిక సమీపాన క్యాంపులో... గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రి లోకేష్‌ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ,విద్యార్థులు, ఉపాధ్యాయులతో ముచ్చటించిన లోకేష్ వారిని అభినందించారు. ప్రధాని మోదీ నేతృత్వంలో తెచ్చిన జీఎస్టీ సంస్కరణల వల్ల రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఏటా రూ.15వేల లబ్ధి చేకూరుతుందని, జీఎస్టీ సేవింగ్స్ ప్రయోజనాలపై ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించాలని కోరారు.




















# శ్రీశైలం మల్లన్న సేవలో ప్రధాని



శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామివారిని ప్రధాని నరేంద్ర మోదీ దర్శించుకున్నారు. మొదటగా.. ప్రధాని మోదీ భ్రమరాంబ గెస్ట్ హౌస్ నుంచి బయలుదేరి నంది మండపం సర్కిల్ ద్వారా దేవాలయ ప్రాంగణంలోని గంగాధర మండపం వైపు వచ్చారు. ప్రధాని మోదీకి దేవస్థానం ప్రధాన ద్వారం వద్ద వేద పండితులు వేద మంత్రోచ్ఛారణలతో పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రధాన మంత్రికి విభూతి, కుంకుమ ధరింపజేసి ప్రదక్షిణకార మార్గంలో ఆలయ అంతర్భాగానికి ఆహ్వానించారు.

ప్రధాన మంత్రి ధ్వజస్తంభ నమస్కారం, శివ సంకల్పం అనంతరం రత్నగర్భ గణపతి పూజ నిర్వహించారు. తరువాత మూలవిరాట్ శ్రీ మల్లికార్జున స్వామి జ్యోతిర్లింగానికి ఏకవార రుద్రాభిషేకం, బిల్వార్చన, మల్లెపూల అర్చన, మహామంగళ హారతి, మంత్ర పుష్పాలతో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. భ్రమరాంబికా దేవికి ఖడ్గమాల సమర్పించి, కుంకుమార్చన పూజలు చేశారు. తర్వాత నందీశ్వర దర్శనం చేసుకున్నారు. అర్చకులు అందించిన స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ప్రధాని మోదీకి స్వామి, అమ్మవార్ల చిత్రపటాలు, శేష వస్త్రాలు ఆలయ పూజారులు అందించారు. ప్రధాని వెంట ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉన్నారు.

అంతకుముందు కర్నూలు ఎయిర్‌పోర్టు నుండి ప్రధానమంత్రితో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా హెలికాప్టర్‌లో సున్నిపెంట హెలిప్యాడ్ చేరుకున్నారు. హెలిప్యాడ్ వద్ద వారికి ట్రాన్స్‌పోర్ట్, ఆర్‌అండ్‌బీ స్పెషల్ సీఎస్ కృష్ణబాబు, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా, ఎస్పీ సునీల్ షెరాన్, ఇతర ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు.











చైతన్యరథం



# ఛత్రపతి శివాజీ స్ఫూర్తి కేంద్రంలో ప్రధాని

శ్రీశైలంలోని ఛత్రపతి శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని ప్రధాని నరేంద్ర మోదీ గురువారం సందర్శించారు. ఆయన వెంట ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా ఉన్నారు. శివాజీ స్ఫూర్తి కేంద్రంలో ఉన్న శిల్పాలు, చిత్రాలను తిలకించారు. కేంద్రంలోని దర్బార్ హాల్ సందర్శించిన ప్రధాని మోదీ.. నిర్వాకులను ఛత్రపతి శివాజీ స్ఫూర్తి కేంద్రం వివరాలను అడిగి తెలుసుకున్నారు.














# సూపర్.. సూపర్.. సూపర్

కర్నూలు (చైతన్య రథం): కర్నూలు శివారులోని నన్నూరువద్ద 'సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్స్' పేరిట ఏర్పాటు చేసిన బహిరంగసభ 'సూపర్' సక్సెస్ అయింది. వివిధ ప్రాంతాలనుంచి భారీగా తరలివచ్చిన కూటమి కార్యకర్తలతో కర్నూలు నగరం జనసంద్రమైంది. కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేశ్ తదితరులు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల నిర్మించిన, నిర్మించబోతున్న రూ. 13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ వర్చువల్ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ప్రధాని నరేంద్రమోదీ పర్యటనకు సంబంధించిన చిత్రాలు:


















# ప్రధానికి ఘనస్వాగతం, వీడ్కోలు

కర్నూలు (చైతన్యరథం): సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ సభలో పాల్గొనేందుకు వచ్చిన పధాని నరేంద్ర మోదీకి కర్నూలులోని ఓర్వకల్లు విమానాశ్రయంలో గురువారం ఉదయం ఘనస్వాగతం లభించింది.

ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాదవ్, మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు ప్రధానికి సాదరంగా స్వాగతం పలికారు.

విమానాశ్రయం నుంచి హెలికాప్టర్‌లో సున్నిపెంట వెళ్లిన ప్రధాని.. రోడ్డు మార్గంలో శ్రీశైలం భ్రమరాంబ, మల్లికార్జున స్వామి ఆలయాలను దర్శించుకున్నారు. మధ్యాహ్నాం మల్లన్న సన్నిధిలో పూజలు చేశారు. పూజల అనంతరం.. హెలికాప్టర్‌లో కర్నూలు శివార్లలోని నన్నూరుకు చేరకున్న ప్రధాని.. రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద 'సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్' బహిరంగ సభలో పాల్గొన్నారు. బహిరంగ సభ అనంతరం సాయంత్రం తిరిగి ఢిల్లీకి పయనమైన ప్రధానికి విమానాశ్రయంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్, తదితరులు ఘనంగా వీడ్కోలు పలికారు.















# జీఎస్టీపై సూపర్ ప్రచారం

- వివిధ పోటీల ద్వారా యువతకు అవగాహన
- మంత్రి లోకేష్‌కు ప్రధాని మోదీ ప్రశంస
- కృతజ్ఞతలు తెలిపిన మంత్రి లోకేష్

అమరావతి (చైతన్యరథం): జీఎస్టీ సంస్కరణలపై ప్రజల్లో, ముఖ్యంగా యువతలో చక్కటి అవగాహన కల్పించారని విద్య, ఐటీశాఖల మంత్రి లోకేష్‌ని ప్రధాని నరేంద్ర మోదీ అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా 'సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్' ప్రచారాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, ముఖ్యంగా మంత్రి నారా లోకేష్‌కి అభినందనలు అంటూ ఎక్స్‌లో ప్రధాని పోస్ట్ చేశారు. ఏపీలో వినూత్న తరహాలో వివిధ పోటీలు నిర్వహించి యువతలో జీఎస్టీపై అవగాహన పెంపొందించారని ప్రధాని ప్రశంసించారు.



### మంత్రి లోకేష్ కృతజ్ఞతలు

ప్రధాని మోదీ ప్రశంసలకు మంత్రి లోకేష్ వెంటనే స్పందించారు. ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. సర్, ఇది నిజమైన గౌరవం. 'సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్' ప్రచారం సమాజంలోని అన్ని వర్గాలలో జీఎస్టీ గురించి అవగాహన పెంచటంతో పాటు, చట్ట నిబంధనల అమలును మెరుగుపరచటంలో కీలక పాత్ర పోషిస్తుంది. గత నెలలో అమల్లోకి వచ్చిన మైలురాయి జీఎస్టీ హేతుబద్ధీకరణ సంస్కరణలు మన పన్ను పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాయి. దేశ ఆదాయ పరిధిని మరింత విస్తృతం చేస్తుంది. ఏదేమైనా కర్నూలు సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ సభకు హాజరై దాని ప్రాముఖ్యతను ద్విగుణీకృతం చేసిన ప్రధాని మోదీకి ఏపీ ప్రజల తరపున మరో సారి ధన్యవాదాలు తెలుపుతున్నాను. జై హింద్.. అంటూ మంత్రి లోకేష్ పోస్ట్ చేశారు.

# ఏపీ వంటకాలే కాదు.. పెట్టుబడులు కూడా ఘాటే

- పొరుగువారిలో మంట మొదలయింది
- ఎక్స్‌లో మంత్రి లోకేష్ చమత్కారం

*అమరావతి (చైతన్యరథం): ఆంధ్రా వంటకాలే కాదు.. పెట్టుబడులు కూడా చాలా ఘాటు అంటూ విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ 'ఎక్స్'లో ఆసక్తికర పోస్టు చేశారు. విశాఖతో పాటు రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులపై మంత్రి లోకేష్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.*

*ఏపీ వంటకాల్లో ఘాటు ఎక్కువని అంటారు. మన పెట్టుబడులు కూడా అలాగే ఉన్నాయి. ఆంధ్రా పెట్టుబడులకు ఘాటు ఎక్కువే. కొంత మంది పొరుగువారికి ఇప్పటికే ఆ సెగ తగులుతోందని, వారిలో మంట మొదలయిందని మంత్రి లోకేష్ చమత్కరించారు.*

*విశాఖలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో డేటా సెంటర్ ఏర్పాటుకు రెండు రోజుల క్రితం గూగుల్‌తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకున్న తరుణంలో మంత్రి లోకేష్ వ్యాఖ్యలు ఆసక్తి రేకెత్తిస్తున్నాయి.*

# ఏపీకి ప్రధాని పూర్తి సహకారం

- సీఎం చంద్రబాబు నేతృత్వంలో అగ్రగామిగా రాష్ట్రం
- సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ సభలో కేంద్రమంత్రి శ్రీనివాసరాజు



*కర్నూలు (చైతన్యరథం): రాష్ట్ర అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ అన్ని విధాలా సహకరిస్తున్నారని కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ అన్నారు. కర్నూలు జిల్లా నన్నూరులో గురువారం జరిగిన సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ సభలో ఆయన మాట్లాడుతూ కేవలం 16 నెలల కాలంలో ప్రధాని మోదీ 4 పర్యాయాలు రాష్ట్రానికి వచ్చారని గుర్తు చేశారు. విశాఖకు వచ్చి రూ. 2లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. అమరావతి రీస్టార్ట్ కార్యక్రమానికి వచ్చి రూ. 58 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇప్పుడు రూ. 13,430 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసి జాతికి అంకితం చేస్తున్నారు. సెమీ కండక్టర్ లాంటి పరిశ్రమలు కూడా ఆంధ్రప్రదేశ్ కు వస్తున్నాయి. సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఏపీ సూపర్ రాష్ట్రంగా ఎదుగుతోందని ఉద్ఘాటించారు.*

## వైకాపా ఫేక్ ప్రచారంపై కేంద్ర ఇంటెలిజెన్స్ ఆరా!

*అమరావతి (చైతన్య రథం): ప్రధాని నరేంద్రమోదీ ఏపీ పర్యటనకు సంబంధించి ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఫేక్ ప్రచారాలకు పాల్పడిన వైసీపీ వ్యవహారంపై కేంద్ర ఇంటిలిజెన్స్ విభాగం దృష్టి పెట్టింది. ప్రధానికి ఆహ్వానం పలికిన సందర్భాన్ని సైతం ఫేక్ ప్రచారానికి వాడుకుంటున్న వైసీపీ తెంపరితనంపై ఆరా తీస్తోంది. ఎటువంటి వినతి పత్రం ఇవ్వకుండానే మెడికల్ కాలేజీలు, వాల్మీకిలను ఎస్టీల్లో చేర్చాలని వినతి పత్రం ఇచ్చినట్టు, ప్రధానిని కోరినట్టు వైసీపీ అసత్య ప్రచారం మొదలుపెట్టింది. అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఏనాడూ ప్రధాని పర్యటనకు ప్రోటోకాల్ ప్రకారం ప్రతిపక్ష పార్టీని వైసీపీ ఆహ్వానించలేదు. అయినప్పటికీ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రధాని కార్యక్రమాల్లో ప్రోటోకాల్ ప్రకారం వైసీపీ ప్రజా ప్రతినిధులకు ఆహ్వానం పంపుతోంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత జరుగుతున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో పార్టీలకి అతీతంగా ప్రోటోకాల్ పాటించి ప్రజా ప్రతినిధులను గౌరవిస్తోంది. కూటమి ప్రభుత్వం ఇచ్చిన గౌరవాన్ని కూడా నిలబెట్టుకొని వైసీపీ ప్రజాప్రతినిధులు... ప్రధాని కార్యక్రమాన్ని సైతం ఫేక్ ప్రచారానికి వాడుకుని.. వైసీపీ వాస్తవ నైజాన్ని తనంతట తానే బయటపెట్టుకుంది.*

# జీఎస్టీ 2.0తో పేదలకు మేలు చేసేలా సంస్కరణలు

- ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.20 వేల ప్రయోజనం
- ఆత్మ నిర్భర భారత్‌తో ప్రపంచ పటంలో భారత్
- పెట్టుబడులు రావాలంటే ప్రభుత్వాలపై నమ్మకం ఉండాలి
- 15 ఏళ్ల పాటు స్థిరమైన కూటమి ప్రభుత్వం కొనసాగాలి
- సూపర్ జీఎస్టీ సభలో ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్



కర్నూలు (చైతన్యరథం): జీఎస్టీ 2.0తో ప్రధాని మోదీ సంస్కరణలు సామాన్యులకు మేలు చేసేలా ఉన్నాయని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు. కర్నూలు నగర శివారు నన్నూరు వద్ద నిర్వహించిన సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ సభలో ఆయన మాట్లాడారు. బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్ తో పాటు కేంద్ర, రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో పన్నుల భారం పెరగడమే తప్ప ఎప్పుడూ తగ్గిన దాఖలాలు లేవు. మోదీ తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణలతో పేదలు, సామాన్యులకు పెద్దఎత్తున ప్రయోజనం కలుగుతుంది. విద్య, వైద్యం ఖర్చుల భారం నుంచి ప్రజలకు ఊరట లభిస్తుందని స్పష్టం చేశారు. జీఎస్టీ 2.0తో ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ. 20 వేల వరకు ఆదా అవుతుందన్నారు.

ఆత్మ నిర్భర భారత్ ద్వారా ప్రపంచ పటంలో దేశాన్ని నిలబెట్టిన మోదీ కృషితో దేశంలో, రాష్ట్రంలో పెట్టుబడులు వెల్లు వెల్లువెత్తుతున్నాయని తెలిపారు. గూగుల్ లాంటి అతిపెద్ద ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చాయని తెలిపారు.

ఎలాంటి ఫలితం ఆశించకుండా దేశ సేవే పరమావధిగా పనిచేస్తున్న కర్మ యోగి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అని అభివర్ణించారు. ధర్మాన్ని పట్టుకుని ముందుకు వెళుతున్న మోదీ వంటి వ్యక్తి ప్రధానిగా ఉండడం మన అదృష్టం. మోదీ దేశాన్ని మాత్రమే కాదు.. రెండు తరాలను ముందుకు నడుపుతున్నారు. భావితరానికి మార్గదర్శనం చేస్తున్నారు. దేశం తలెత్తుకొనేలా ఆత్మ నిర్భర్ భారత్ తీసుకువచ్చారు. మేము సేవకులం మాత్రమే కాదు అవసరం అయితే ప్రపంచానికి దిశానిర్దేశం చేస్తామని చాటి చెప్పారు. భారత్ అగ్రగామి.. ఎవరికీ భయపడే దేశం కాదని చేతల ద్వారా తెలియచెప్పారు.

### ప్రజల ఆకాంక్షలను ముందుకు తీసుకువెళతాం

ఒక దేశపు జెండా ఎలా పౌరుషంగా ఉంటుందో.. అలాగే మన దేశాన్ని ప్రపంచ పటంలో నిలబెట్టిన మోదీ ఈ రోజున మన రాష్ట్రానికి విచ్చేసి రూ. 13 వేల కోట్లకు పైగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఒక్క ఓర్వకల్లు పారిశ్రామికవాడలోనే రూ. 4 వేల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. పెట్టుబడులు రావాలి అంటే ప్రభుత్వాలపై నమ్మకం ఉండాలి. కూటమి ప్రభుత్వం కనీసం 15 ఏళ్ల పాటు అధికారంలో ఉండాలి. పెట్టుబడులు పరిశ్రమల నమ్మకాన్ని సడలించకుండా అంతా కలిసి ఉండి స్థిరమైన ప్రభుత్వాన్ని కొనసాగిస్తాం. ప్రధాని మోదీ మార్గదర్శకత్వంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ప్రజల ఆకాంక్షలను ముందుకు తీసుకువెళతామని తెలిపారు.

### మోదీకి సత్కారం

అంతకు ముందు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ సభ వేదికపై గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ సత్కరించారు. మహాశివుని ప్రతిమను బహూకరించారు.

చైతన్యరథం

# విశాఖ ఉక్కు పునరుజ్జీవనంలో చారిత్రాత్మక మలుపు

- స్టీల్ ప్లాంట్‌కు ఊరట నిచ్చేలా చంద్రబాబు చర్యలు
- రూ.2,400 కోట్ల బకాయిలు షేర్లుగా మార్పు
- రూ.14 వేల కోట్ల రివైవల్ ప్యాకేజీతో ప్లాంట్ సురక్షితం
- ఉద్దేశపూర్వకంగా జగన్ ముఠా తప్పుడు ప్రచారం
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖ స్టీల్ ప్లాంట్ ఆర్థిక సంక్షో భం నుంచి బయటపడేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాన్ని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్వాగతించారు. భారీ పరిశ్రమల శాఖ ఉత్తర్వుల ప్రకారం రూ.2,400 కోట్ల విద్యుత్ బకాయిలను షేర్లుగా మార్చి ప్లాంట్‌కు ఊరట కల్పించడం చారిత్రాత్మక నిర్ణయం. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి, కూటమి ప్రభుత్వ కృషికి ప్రతిఫలం అని పేర్కొన్నారు. విశాఖ ఉక్కు పునరుద్ధరణ కోసం కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు కలసి పనిచేస్తున్నాయి. రూ.11,500 కోట్ల ప్యాకేజీలో ఇప్పటికే రూ.9,500 కోట్లు జమయ్యాయి. ఇప్పుడు రూ.2,400 కోట్ల బకాయిలను షేర్ క్యాపిటల్‌గా మార్చడం వల్ల ప్లాంట్‌కు ఆర్థిక స్థిరత్వం వస్తుంది. ఇది ఉక్కు పరిశ్రమలో ఒక చారిత్రాత్మక అడుగు అని వివరించారు.

### స్టీల్ ప్లాంట్..ప్రజలు వాస్తవాలు గ్రహించాలి

విశాఖ స్టీల్ ప్లాంట్‌పై జగన్‌రెడ్డి ముఠా, కొన్ని యూనియన్లు ముఖ్యంగా సీఐటీయూ కావాలనే అపోహలు సృష్టిస్తున్నారని అన్నారు. "క్యాప్టివ్ మైన్స్ లేకుంటే ప్లాంట్ నడవదు" అన్నది పూర్తిగా అబద్ధమని, ఎఫ్‌ఈ కంటెంట్ 40 శాతం కంటే తక్కువ ఉన్న గనులు ఉత్పత్తికి పనికిరావని చెప్పారు. బ్రేక్ ఈవెన్ రావాలంటే 60 శాతం ఉత్పత్తి జరగాలి, అంటే రోజుకు 15,000 మెట్రిక్ టన్నులు అవసరం. ప్రస్తుతం మూడో బ్లాస్ట్ ఫర్నేస్ వాడకంలోకి రావడంతో ఉత్పత్తి పెరుగుతోందని వివరిం చారు. కేంద్రం ఇచ్చిన రూ.11,500 కోట్ల ప్యాకేజీలో ఇప్పటికే రూ.9,500 కోట్లు ఆర్‌ఐఎన్‌ఎల్ ఖాతాలో జమ కాగా, కార్మికు లు కష్టపడి పనిచేసి ప్లాంట్ పూర్వ వైభవం తిరిగి తీసుకు రావాలని కృతనిశ్చయంతో ఉన్నారని పేర్కొన్నారు. కానీ గతం లో అనధికార ఉద్యోగుల పేరుతో కోట్ల రూపాయలు దోచుకున్న కొందరు నేతలు కార్మికుల్లో అనుమానాలు రేపుతూ కావాలనే అపోహలు వ్యాప్తి చేస్తున్నారని విమర్శించారు.

జగన్ రెడ్డి పాలనలో ఉద్యోగాలు లేవు, పెట్టుబడులు లేవు, అభివృద్ధి లేదు. రాష్ట్రాన్ని అప్పుల బారిన పడేసి, తన స్వార్థం కోసం ప్రజల భవిష్యత్తును చీకట్లోకి నెట్టేశారు. లాజిస్టిక్స్ రంగా న్ని నిర్వీర్యం చేసి, పరిశ్రమలను మూలం నాశనం చేసి, యువ తకు అవకాశాలు లేకుండా చేశారు అని ఘాటుగా స్పందిం చారు. కూటమి ప్రభుత్వం లక్ష్యం ఒకటే ప్రతి యువకుడికి ఉద్యోగం, ప్రతి కుటుంబానికి భరోసా 2047 నాటికి ఆంధ్ర ప్రదేశ్ స్వర్ణాంధ్రగా మారబోతుందని, లాజిస్టిక్స్‌లో ఆదర్శ రాష్ట్రం, పరిశ్రమల్లో పెట్టుబడుల కేంద్రం, ఉద్యోగాల్లో యువ తకు చిరునామాగా నిలుస్తుందని స్పష్టం చేశారు.

### నిర్వాసితులను తొలగించడకుండా కొనసాగించాలి

స్టీల్ ప్లాంట్‌లో 50 శాతం ఉపాధి ఉక్కు నిర్వాసితులకు కాంట్రాక్టు కార్మికులుగా కల్పించాల్సిదేనని స్పష్టం చేశారు. సింగిల్ విండో పద్ధతిలో ఏ కాంట్రాక్టర్ అయినా సరే, పాత కాంట్రాక్టు కార్మికులను తప్పనిసరిగా కొనసాగించాలనే నిబంధ న పాటించాలని హెచ్చరించారు. స్టీల్ ప్లాంట్ ప్రక్షాళనలో భాగంగా యాజమాన్యం చేపడుతున్న సింగిల్ విండో కాంట్రాక్టర్ విధానానికి ప్రభుత్వం వ్యతిరేకత కాదని స్పష్టం చేశారు. గతంలో కొంతమంది కాంట్రాక్టర్లు, అధికారులు, కార్మిక నేతల కుమ్మక్కుతో లేని 2 వేల మంది కాంట్రాక్టు కార్మికుల పేర్లను చూపించి జీతాలు దోచుకున్నారని, బయోమెట్రిక్ విధానం ప్రవేశపెట్టిన తర్వాత ఈ అవకతవకలు బయటపడ్డాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తప్పుడు పేర్లను తొలగించడం జరిగిందన్నారు. స్టీల్ ప్లాంట్‌లో నిర్వాసితులు చాలాకాలంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు ఉపాధి భరోసా పొందేంత వరకు కాంట్రాక్టు విధానంలో ఉపాధి కల్పించాల్సిందేనని స్పష్టం చేశారు. స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. 1998లో స్టీల్ ప్లాంట్ ప్రైవేట్‌పరం కాకుండా తెలుగు దేశం పార్టీ కృషి చేసింది. అలాగే 2025లో ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కృషి చేస్తుందని తెలిపారు. గతంలో వెయ్యి మంది కాంట్రాక్టర్లు ఉండేవారని, ప్లాంట్‌పై ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రస్తుతం 42 విభాగాలకు 42 మంది కాంట్రాక్టర్లు మాత్రమే ఉండేలా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.. దీనిని ప్రైవేటీ కరణగా చిత్రీకరించడం తప్పుడు ప్రచారం మాత్రమేనని అన్నారు. గుత్తేదారులు ఈ అంశాన్ని గుర్తుంచుకుని సింగిల్ విండో పద్ధతిలో నిర్వాసితులు, సీనియర్ కాంట్రాక్టు కార్మికులను కొన సాగించాల్సిందేనని హెచ్చరించారు.

### ఉక్కు, ఐటీ, లాజిస్టిక్స్ మూడు స్తంభాలపై స్వర్ణ ఆంధ్ర

విశాఖపట్నం ఐటీ హబ్‌గా, అనంతపురం ఏరోస్పేస్ హబ్ గా, కర్నూలు డ్రోన్ హబ్‌గా, అమరావతి దేశ గర్వకారణ రాజ ధానిగా అవతరిస్తున్నాయి. పరిశ్రమలు, లాజిస్టిక్స్, ఉద్యోగాలు ఇవన్నీ కలిపి ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు. ముఖ్యమంత్రి చంద్రబాబు చూపుతున్న దిశలో రాష్ట్రం స్వర్ణ యుగం వైపు దూసుకెళుతోంద ని పేర్కొన్నారు.

# పీ4లో పేద విద్యార్థుల అభ్యున్నతికి కృషి

- విద్య, ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ
- గురుకులాలు, వసతిగృహాలకు మరమ్మతులు
- 100% ఫలితాలే లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలి
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి



ప్రకాశం/త్రిపురాంతకం (చైతన్యరథం): పీ4లో భాగంగా పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి తెలిపారు. గురువారం త్రిపురాంతకం మండలం దూపాడు అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో మంత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పాఠశాలలోని మరుగుదొడ్లు, వంటగది పరిసర ప్రాంతాలను మంత్రి పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదరికం లేని సమాజమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పీ4 కార్యక్రమంలో బాగంగా పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారన్నారు. విద్యార్థుల విద్య, ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని అందులో భాగంగానే విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉమ్మడి జిల్లాకు ఒక ప్రత్యేక వైద్య అధికారిని నియమించిన విషయాన్ని గుర్తు చేశారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం రూ.143 కోట్లతో గురుకులాలు, వసతి గృహాలకు మరమ్మతులు చేశామన్నారు. గురుకుల పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో 100% ఉత్తీర్ణతే లక్ష్యంగా సిబ్బంది పని చేయా లని పిలుపునిచ్చారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణిం చాలని క్రీడలు శరీర దృఢత్వానికి, మానసిక ఆనందానికి తోడ్పడ తాయన్నారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నా మని కష్టపడి చదివి తల్లిదండ్రులకు కలలు నెరవేర్చాలని సూచించారు.

# మోదీ సూపర్ జీఎస్టీ సభ సూపర్ సక్సెస్

- విజయవంతం చేసిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు
- ప్రాజెక్టులతో పారిశ్రామిక హబ్‌గా రాయలసీమ
- ఆర్‌అండ్‌బీ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి



అమరావతి (చైతన్యరథం): ప్రధాని సభ విజయవంతం కావడం పై మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశా రు. ప్రధాని ఆధ్వర్యంలో కర్నూలు నిర్వహించిన సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ భారీ బహిరంగ సభను విజయ వంతం చేసిన ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ఉమ్మడి కర్నూలు జిల్లా, రాయల సీమ నలుమూలల నుంచి ప్రయాస లను ఓర్చి వచ్చిన కూటమి పార్టీ నేతలు, కార్యక ర్తలకు కృతజ్ఞతలు. తోడ్పాటు అందించిన పోలీస్, అధికారయం త్రానికి ప్రత్యేకంగా అభినందనలు. బనగానపల్లె నియోజకవర్గం నుంచి సభకు హాజరైన ప్రతిఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు. దాదాపు రూ.13,500 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన లు, ప్రారంభోత్సవాలు చేసి జాతికి అంకితం చేయడం వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాలకు కర్నూలు వేదికగా నిలవడం.. ప్రధా ని చేతులమీదుగా కార్యక్రమం జరగటం సీమ వాసులుగా మా అందరికీ గర్వకారణం. నేడు కేంద్ర ప్రభుత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభు త్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణల ద్వారా ప్రతి కుటుంబా నికి ఏడాదికి దాదాపు రూ.20 వేలు ఆదా కావడంతో పేదల ఇళ్లల్లో ముందే దీపావళి పండుగ ప్రారంభమైంది. జీఎస్టీ సంస్కర ణలతో వస్తువుల ధరలు తగ్గడం.. తద్వారా ప్రజల కొనుగోలు శక్తి పెరిగి, అంతిమంగా వ్యాపారాలు పుంజుకుంటాయి. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ప్రారంభం కావడం ద్వారా ఐటీ రంగం, ప్రపంచ స్థాయి పెట్టుబడులకు.. ఉత్తరాంధ్ర డెస్టినేషన్ హబ్‌గా అవతరించ నుంది. నూతన ప్రాజెక్టులతో పాటు ఓర్వకల్ - కొప్పర్తి పారిశ్రామిక నోడ్‌లకు ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సాహంతో భవిష్యత్తులో రాయలసీమ పారిశ్రామిక హబ్‌గా మార నుందని ఆకాంక్షించారు. త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసుకోవడం ద్వారా రాబోయే రోజుల్లో అమరావతి ప్రపంచ స్థాయి రాజధానిగా మారడం ఖాయం. ప్రధాని నరేంద్ర మోదీ మార్గ నిర్దేశకత్వంలో.. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 3 ప్రాంతాలు అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధిగా ముందుకు దూసుకువెళుతున్నాయి. చంద్రబాబు వంటి విజనరీ లీడర్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వంలో సహచర మంత్రులుగా రాష్ట్ర అభివృద్ధిలో తాము కూడా భాగస్వాములు కావడం నిజంగా మా అదృష్టం. కేవలం 16 నెలల కాలంలో ప్రజల మన్ననలు పొందడం, పెట్టుబడిదారుల్లో విశ్వాసం కల్పించడం, రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించడం.. ఇంతటి అపూర్వ విజయాలు సాధించడం కేవలం చంద్రబాబు కృషి, దూరదృష్టితోనే సాధ్యమని ప్రశంసించారు.

# రాష్ట్రంలో పాలియేటివ్ కేర్‌లో పీజీ డిగ్రీ కోర్స్

- హెూమీబాబా క్యాన్సర్ సెంటర్‌కు అనుమతి
- వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్ నిర్ణయం
- దీర్ఘకాలిక నొప్పులకు ఉపశమన సంరక్షణ



అమరావతి (చైతన్యరథం): దీర్ఘకాలిక చికిత్సతో పాటు రోగికి బాగా నొప్పి కలిగించే వ్యాధులు సంక్రమించినప్పుడు అటువంటి రోగులకు కలిగే తీవ్రమైన నొప్పి నుంచి ఉపశమనం కల్పించడం చాలా అవసరమవుతుంది. ఆ నొప్పిని తగ్గించే ప్రత్యేక చికి త్సా విధానాన్ని ఉపశమన సంరక్షణ(ప్యాలియేటివ్ కేర్) అంటారు. ప్రత్యేక చికిత్సా విధానం, నైపుణ్యతలతో కూడిన ఈ చికిత్సకు సంబంధించి పీజీ డిగ్రీ కోర్సును ప్రవేశపెట్టడానికి విశాఖపట్నంలోని హెూమీ బాబా క్యాన్సర్ ఆసుపత్రి, చికిత్సా కేంద్రానికి వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ అనుమతించారు. దీంతో రాష్ట్రంలో మొదటిసారిగా ఈ పీజీ కోర్సు ప్రారంభంకానుంది. నాలుగు పీజీ సీట్లలో ప్రవేశాలు జరుగుతాయి.

### దీర్ఘకాలిక నొప్పికి, వ్యాధులకు ఉపశమన చికిత్స

క్యాన్సర్ వంటి కొన్ని దీర్ఘకాలిక వ్యాధులు సంక్రమించినప్పుడు రోగులు విపరీతమైన నొప్పితో బాధపడడం వల్ల వారి జీవన నాణ్యత తగ్గిపోతుంది. అటువంటి నొప్పి నుంచి ఉపశమనం కల్పించి రోగుల జీవన నాణ్యతను పెంచేందుకు తగిన మందుల వినియోగం, మానసిక సలహాలు, కుటుంబ సభ్యుల సహాయం, ఫిజియోథెరపీ ఉపయోగపడతాయి. నొప్పి తరంగాలు (సిగ్నల్స్) ప్రసరించకుండా చేయడం కూడా ఈ ఉపశమన సంరక్షణలో అంతర్భాగం. ఉపశమన సంరక్షణలో అందుబాటులోకొస్తున్న ఆధునిక సమగ్ర చికిత్సా విధానాలను పీజీ కోర్సు ద్వారా విస్తరింపచేయడానికి ముందుకొచ్చిన హెూమీ బాబా క్యాన్సర్ ఆసుపత్రి, చికిత్సా కేంద్ర నిర్వాహకులను మంత్రి అభినందించారు. కొద్ది నెలల క్రితం గైనకాలజికల్ అంకాలజీ, సర్జికల్ అంకాలజీ, మెడికల్ అంకాలజీల్లో నాలుగేసి సీట్లతో సూపర్ స్పెషాలిటీ విద్యను ప్రవేశపెట్టడానికి హెూమీ బాబా ఆసుపత్రికి మంత్రి అనుమతించారు.

# జోగి రమేష్... నోరు అదుపులో పెట్టుకో !

**•వైసీపీ నేతకు మాస్ వార్నింగ్ ఇచ్చిన టీడీపీ నేత బుద్దా వెంకన్న**



విజయవాడ (చైతన్యరథం): :నకిలీ మద్యంపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ సాగుతోందని టీడీపీ నేత బుద్దా వెంకన్న అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. జోగి జోగి కలిస్తే బూడిద రాలినట్లు జగన్, జోగి రమేష్ కలిస్తే బూడిద రాలుతుందని తేలి పోయిందని వ్యాఖ్యలు చేశారు. గత ఐదేళ్లల్లో జగన్ అవినీతిని, హత్యలు చేసిన వారిని ప్రోత్సహించారని.. అదే చంద్రబాబు అయితే వెంటనే వారిపై చర్యలు తీసుకున్నారని అన్నారు. జోగి రమేష్ కీలక పాత్ర ఉందని జనార్ధన్ స్వయంగా ప్రకటించారని.. తప్పు చేసి దొరికిపోయి కూడా జోగి రమేష్ సిగ్గు లేకుండా వాగుతున్నారని మండిపడ్డారు. కల్తీ మద్యంతో సంబంధం లేని చంద్రబాబు ఎందుకు ప్రమాణం చేయాలని ప్రశ్నించారు. 'జోగి రమేష్, జనార్ధన్ స్నేహితులం అని చెప్పలేదా. మీ ఇద్దరి మధ్య వాట్సప్ చాటింగ్, ఫేస్ టైమ్ కాల్స్ మాట్లాడింది వాస్తవం కాదా, నువ్వు ఏ తప్పు చేయకపోతే సిట్ ముందుకు వెళ్లు నీ దగ్గర ఉన్న ఆధారాలు ఇచ్చి సచ్ఛీలత నిరూపించుకో' అంటూ సవాల్ విసిరారు. జగన్ అవినీతి గురించి లోకమంతా తెలుసన్నారు. ఆయన మద్యం కుంభకోణం వల్ల 12 మంది జైలుకు వెళ్లారని.. ఇప్పుడు నకిలీ మద్యం విషయంలో జోగి రమేష్ అడ్డంగా దొరికిపోయారని అన్నారు. ఇంత జరుగుతున్నా జగన్ నిద్ర పోతున్నాడా... జోగి రమేష్‌ను ఎందుకు సస్పెండ్ చేయలేదని నిలదీశారు. కొడాలి నానీ, పేర్ని నాని, దేవినేని అవినాష్, వెల్లంపల్లి, వల్లభనేని వంశీ వీరంతా గత ప్రభుత్వంలో నోటికొచ్చినట్లు వాగారని.. మహిళలని కూడా చూడకుండా దూషించారని బుద్దా వెంకన్న మండిపడ్డారు.

# గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు ఘనత లోకేష్‌దే



విజయవాడ (చైతన్యరథం): గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన ఘనత ఐటీ శాఖా మంత్రి లోకేశ్‌దేనని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన తెలిపారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేయాలనుకునే ప్రతి ఒక్క యువకుడి కలను లోకేశ్ సాకారం చేసేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. తూర్పు పరిధిలోని పార్టీ కార్యాలయంలో ఇస్త్రీ పెట్టెలను పంపిణీ చేసే కార్యక్రమం జరిగింది. లక్షా నాలుగువేల రూపాయల విలువ చేసే ఇస్త్రీ పెట్టెలను ఎమ్మెల్యే గద్దె రామ్మోహన తన సొంత నిధులతో కొనుగోలు చేసి నియోజకవర్గంలోని 13మందికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షా ముప్పై వేల కోట్ల రూపాయల పెట్టుబడితో గూగుల్ సెంటర్‌ను ఏర్పాటు చేయిస్తున్న ఘనత మంత్రి లోకేశ్‌కే దక్కుతుందన్నారు. ఇంత పెద్ద సెంటర్ రాష్ట్రంలో ఏర్పాటవుతున్న విషయంపై కూడా వైసీపీ నాయకులు విమర్శలు చేయడం సరికాదని తెలిపారు. కార్పొరేటర్లు ముమ్మనేని ప్రసాద్, పొట్లూరి సాయిబాబు, చెన్నుపాటి ఉషారాణి, నాయకులు ఎస్‌కె.కరీం, దాసరి గాబ్రియేల్, నూతి శ్రీను, పాల్గొన్నారు.

# మాది మంచి ప్రభుత్వం... ప్రజల దగ్గరకే అభివృద్ధి తీసుకెళతాం

**• రాజమహేంద్రవరంలో యోగా థీమ్ పార్క్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): కూటమి అధికారంలోకి వచ్చాక జనం ఉన్నచోటకే అభివృద్ధి తీసుకెళ్ళి, అన్ని ప్రాంతాల వారికి ఆహ్లాదం కల్గిస్తున్నామని, అందులో భాగంగానే యోగా థీమ్ పార్క్ ప్రారంభించామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. త్వరలో మరో ప్రాంతంలో మ్యూజిక్ థీమ్ పార్క్ ఏర్పాటు ప్రారంభిస్తామని తెలిపారు. స్థానిక 10వ వార్డు, మోడల్ కాలనీలో సుమారు రూ. 50 లక్షలతో యోగా థీమ్తో ఆధునికరించిన యోగానంద స్వామి పార్కును ఎమ్మెల్సీ సోము వీర్రాజ, కూటమి నాయకులు కాశీ నవీన్ కుమార్, అత్తి సత్యనారాయణ, పిక్కి నాగేంద్ర, బొమ్ముల దత్తు, వై శ్రీను, జామి సత్యనారాయణ, రేలంగి శ్రీదేవి, కమిషనర్ రాహుల్ మీనా తదితరులతో కల్సి గురువారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ సుమారు రూ 40లక్షలతో యోగ థీమ్ పార్క్ అభివృద్ధి చేశామన్నారు. రాజమండ్రిలో రాబోతున్న థీమ్ బేస్డ్ పార్క్స్ లో యోగా పార్క్ ఒకటన్నారు. పార్కులు అంటే రాజమండ్రిలో ఒకటి రెండు పార్కులు కాదు రాజమండ్రిలో ఉన్న ప్రతి పార్కు అభివృద్ధి చెందాలని తాము మొదటినుంచీ చెబుతున్నామని గుర్తుచేసారు. ప్రతి ఒక్కరికి ఆహ్లాదకర వాతావరణం దక్కాలనే సంకల్పంతో పనిచేస్తున్నామన్నారు. కంబాల చెర్వు పార్కు అభివృద్ధి చేసాం అందరూ అక్కడికే రండి, రెండు మూడు రోడ్లు వేసాం అవి చూడండి అనే విధానం కాకుండా అన్నిచోట్లా అభివృద్ధి చేస్తున్నామని, ఇది మంచి ప్రభుత్వమని ఆయన వివరించారు. ఎన్నికలకు ముందు "ఆరోగ్య రాజమండ్రిని" నిర్మిస్తామని హామీ ఇచ్చామని ఎమ్మెల్యే వాసు గుర్తుచేస్తూ, అందులో భాగంగా పార్కుల న్నింటినీ అభివృద్ధి చేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. రాబోయే రెండు మూడు సంవత్సరాల్లో కూడా రాజమండ్రిలోని ప్రతి వార్డులో తీమ్ బేస్డ్ పార్క్స్ చూస్తారన్నారు. స్పోర్ట్స్, యోగ, మ్యూజిక్, వంటి తీమ్ బేస్డ్ పార్కులను ప్రజల ఆరోగ్యాన్ని, ఆహ్లాదాన్ని దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. యోగ పార్కులో ఆదిగురు శ్రీ పతంజలి విగ్రహాన్ని ప్రతిష్టించి, పతంజలి ధ్యాన మందిరంగా తీర్చిదిద్దామని ఎమ్మెల్యే వాసు తెలిపారు. దానిచుట్టూ వెల్నెస్ ట్రాక్ ఏర్పరచామన్నారు. ప్రధాని మోడీ వెల్నెస్ ట్రాక్ మీద నడవడం ప్రపంచ దేశాలన్నీ చూస్తున్నాయని, అందుకే ఆయన ప్రేరణతో వెల్నెస్ ట్రాక్ ఏర్పాటుచేశామని ఇది ఏపీలో ఉన్న ఏకైక వెల్నెస్ ట్రాక్ గల పార్క్‌గా ఎమ్మెల్యే వాసు అభివర్ణించారు.

వాకింగ్ ట్రాక్‌కి 40 రకాల ఔషధ మొక్కలతో 12వేల మొక్కలను ఏర్పాటుచేశామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. ఇవి తప్పకుండ మన ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. విద్యుదీకరణ, నీటిపారుదల మొత్తం యాప్ రన్ తో ఏర్పాటుచేశారని, సాంకేతికత ఆధారంగా పార్కులు ఏర్పాటవుతున్నాయని ఏపీలో ఎక్కడ కూడా ఈవిధమైన పార్కులు లేవని ఆయన చెప్పారు. ఇటీవల ఎస్ బి ఐ కాలనీలో స్పోర్ట్స్ బేస్డ్‌గా స్మార్ట్ ఫీచర్ పార్క్ ప్రారంభించినపుడు రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలు, ఎంపీలు ఫోన్ చేసి ఏవిధంగా చేసారో చెబితే తమ ప్రాంతాల్లో కూడా ఈవిధంగా అభివృద్ధి చేసుకుంటామని చెప్పారని ఎమ్మెల్యే వాసు తెలిపారు. పిల్లల ఆట స్థలం మరియు మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు కూడా ఉన్నాయన్నారు వర్షాకాలం ఎండాకాలం తట్టుకునేవిధంగా ఒక షెడ్డు వేయించాలని కోరినమీదట వెల్నెస్ పార్క్‌ని మ్యాచ్ చేసేవిధంగా భవాని చారిటబుల్ ట్రస్ట్ తరపున ఓ షెడ్డు వేయించి బాధ్యత తీసుకుంటామని ఎమ్మెల్యే వాసు ప్రకటించారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ ఆయుర్వేద మొక్కలు, పతంజలి విగ్రహం ఏర్పాటుచేస్తూ యోగ పార్క్ అభివృద్ధి చేయడం అభినందనీ యమని అన్నారు. ఇక్కడ మూడు ప్రదక్షిణలు చేసి విగ్రహం ముందు కూర్చుంటే ధ్యానానికి అనుగుణంగా ఉంటుందనే ఆలోచన బాగుంద న్నారు.

# రైతులు ఆధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలి

**•రాయితీపై డ్రోన్ యంత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



నరసన్నపేట (చైతన్యరథం): రైతులను అన్ని విధాల ఆదుకునే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. పోలాకి మండలం, కుసుమపోలవలస గ్రామానికి చెందిన శ్రీరామ ఆంజనేయ కిసాన్ గ్రూప్ సభ్యులకు సబ్సిడీపై రైతులకు అందిస్తున్న డ్రోన్ యంత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమణమూర్తి మాట్లాడుతూ... 9 లక్షల 80 వేల రూపాయల విలువైన డ్రోన్ యంత్రం కేవలం అతి తక్కువ ధరకే రైతులకు అందించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. 7 లక్షల 84 వేల రూపాయలు రాయితీ లభిస్తుందని పేర్కొన్నారు. రైతులు గ్రూపులుగా ఏర్పడి సంఘాన్ని ఏర్పాటు చేసుకోగలిగితే ఈ అవకాశం వారికి లభిస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, పోలాకి పిఏసిఎస్ చైర్మన్ భైరి భాస్కరరావు, సర్పంచ్ తత్ర లక్ష్మీనారాయణ, బోర అప్పలరాజు, తులసిపాటి కృష్ణంరాజు, భైరి అచ్చెన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు ఆరోగ్యకరమైన పోషకాహారం ఇవ్వాలి

**● పోషణ మహోత్సవాలు 2.0 కార్యక్రమంలో ఎమ్మెల్యే బెందాళం అశోక్**



ఇచ్ఛాపురం చైతన్యరథం): కంచిలి మార్కెట్ యార్డులో పోషణ మహోత్సవాలు 2.0 (ఐసీడీఎస్) కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే బెందాళం అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నారుల భవిష్యత్తు వారి తల్లిదండ్రుల తర్వాత అంగన్వాడీ కార్యకర్తల చేతుల్లోనే ఉంటుందన్నారు. వారిని ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని తెలిపారు. ఆరోగ్యకరమైన పోషకాహారం అందితేనే చిన్నారులు మానసికంగా, ఆరోగ్యంగా ఎదుగుతారన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ఎంపీడీవో, ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన జీఎస్టీ లాభాలపై అవగాహన ర్యాలీ

**•ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ శిరీష దేవి**



రంపచోడవరం (చైతన్యరథం): కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన జీ ఎస్టీ విధానం చాలా ప్రయోజనం కరంగా ఉంటుందని రంపచోడవరం ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి అన్నారు. మండలంలో పెద్ద గెద్దాడలో సూపర్ జీ ఎస్టీ –సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమంపై అవగాహనా ర్యాలీ గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం కేంద్రం అమలు చేస్తున్న జీ ఎస్టీ పై క్షుణ్ణంగా వివరించారు. నిత్యావసర వస్తువులు, వైద్య, ఆరోగ్యం, వ్యవసాయం, ఎలక్ట్రానిక్ తదితరుల విభాగాల ద్వారా ఎంత మేరకు రాయితీలు తగ్గుతున్నాయో వివరించారు. ఆయా రంగాల్లో గతంలో ఎంత ఖరీదు ఉండేవి ప్రస్తుతం ఎంత తగ్గింది అనే విధానంపై అవగాహన చేశారు. అలాగే దీనిని ప్రతీ ఒక్కరూ అవగాహన చేసుకుని ఆయా వస్తువులుపై ఎంత లాభం కలుగుతుందో ఒకసారి అర్ధం అవుతుందన్నారు. ప్రతీ వ్యాపార దుకాణదారులు కూడా వినియోగదారులుకు అవగాహన చైతన్యం చేయాలని కోరారు. ప్రతీ షాపు తిరుగుతూ ప్రతీ గృహ తిరుగుతూ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై మంచిగా వివరించారు. అభివృద్ధి సంక్షేమాల్లో కూటమి ప్రభుత్వం చిత్తశు ద్ధితో ప్రాధాన్యత ప్రకారం అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఏయే వస్తువులు ఎంత ధరలు ఉన్నాయో ప్రస్తుతం ఎంత మేరకు ధరలు తగ్గాయో ప్రతీ వక్కరూ అవగహన కలిగి ఉండాలన్నారు. అలాగే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కూటమి అభ్యర్థులకు గెలిపించుకోవాలని సూచించారు. జగనన్న గతంలో జలగలా రాష్ట్రాన్ని పీల్చి పిప్పి చేసిన విధానంపై వివరించారు. ఎన్ని కష్టాల్లో ఉన్నా కూడా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలుపై వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల శ్రేయస్సుకు సహకరించాలి : కలెక్టర్ తమీమ్



కలెక్టరేట్(గుంటూరు): గుంటూరు మిర్చి యార్డులో జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా, సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవతో కలిసి గురువారం పర్యటించారు. మిర్చి యార్డులో కార్యకలాపాలను పరిశీలించారు. రైతుల నుంచి ఎగుమతిదారుల వరకు జరిగే ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. రైతుల శ్రేయస్సుకు సహకరించి కార్యకలాపాలు నిర్వహించాలని వారు సూచించారు. మిర్చియార్డుల్లో కార్యకలాపాలను మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ చౌదరి, యార్డు ఇన్చార్జ్ సుబ్రహ్మణ్యం కలెక్టర్కు వివరించారు. కార్యక్రమంలో యార్డు ప్రత్యేక శ్రేణి కార్యదర్శి ఎ. చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

**తాగునీరు, ఆహారం పంపిణీలో అలసత్వం వద్దు**

విద్యార్థులకు అందించే ఆహారం, తాగునీరు పంపిణీలో ఎటువంటి అలసత్వం వహించవద్దని జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా ఉపాధ్యాయులు, అధికారులకు సూచించారు. గుంటూరు రూరల్ మండలం లాలుపురంలోని జిల్లా పరిషత్ స్కూల్ను కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒకటో తరగతి విద్యార్థుల హాజరు పరిశీలించి వివరాలను యాప్లో తనిఖీ చేశారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాల ఆవరణలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి విద్యార్థుల ఎత్తు, బరువులను పరిశీలించారు. విద్యార్థులకు గుణాత్మక, ప్రామాణిక విద్యను అందించాలని కలెక్టర్ సూచించారు. చిన్నప్పటి నుంచి విలువలతో కూడిన విద్య అవసరమని.. వారిని సొంత పిల్లల్లా చూసుకుంటూ ఆదర్శప్రాయమైన భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. ప్రధాన ఉపాధ్యాయులు అన్వర్ భాషా, తహసీల్దార్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# మాయాబజార్ అభివృద్ధికి కృషి : తూర్పు ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): మాయాబజార్ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ లెజిస్లేటివ్, వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. నియోజకవర్గంలో గురువారం డిప్యూటీ మేయర్ సజీల, సర్కిల్ ఇన్ స్పెక్టర్ అశోక్తో కలిసి గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ మాయాబజార్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మాయాబజార్ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం దిశగా అడుగు వేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంతంలో వందల సంఖ్యలో వ్యాపారులు, కార్మికులు పని చేస్తున్నారని అన్నారు. అయితే ట్రాఫిక్ సమస్య అధికంగా ఉన్నందున ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. నగరంలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి స్థానిక ఆక్రమణలు తొలగించాలని ఈ సందర్భంగా వ్యాపారులను నసీర్ కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చిష్టి, సయ్యద్ అన్వర్, ఎస్ఎస్పీ జాదా, హిదాయతుల్లా, జునేత్, సుభాని, ఫహీముల్లా, ఖాసిం షరీఫ్, కలీం, గఫారి, రసూల్, ఖాజా మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# అనధికార లే అవుట్స్, ప్లాట్స్ని 23వ తేదీలోపు లేఅవుట్ రెగ్యులేషన్ స్కీంలో దరఖాస్తు చేసుకోవాలి



గుంటూరు (చైతన్యరథం): నగరపాలక సంస్థ పరిధిలోని అనధికార లే అవుట్స్, ప్లాట్స్ని ఈ నెల 23వ తేదీలోపు లేఅవుట్ రెగ్యులేషన్ స్కీం(ఎల్ఆర్ఎస్)లో దరఖాస్తు చేసుకోవాలని, చేసుకోని వాటిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. గురువారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో పట్టణ ప్రణాళిక అధికారులు, కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి వార్డ్ సచివాలయం పరిధిలోని అనధికార లే అవుట్స్ ఎల్ఆర్ఎస్కి దరఖాస్తు చేసుకునేలా ప్లానింగ్ కార్యదర్శి వారికి తెలియచేయాలని, అందిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పెండింగ్లో ఉంచకుండా ఫార్వార్డ్ చేయాలన్నారు. 23వ తేదీ తర్వాత డిప్యూటీ కమిషనర్లతో ప్రత్యేక తనిఖీలు చేపడతామని, అందులో అనధికార లే అవుట్స్ గుర్తిస్తే సంబంధిత ప్లానింగ్ కార్యదర్శి, టిపిబిఓలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సచివాలయం పరిధిలో అనధికార నిర్మాణాలను లిస్టు సిద్ధం చేసుకొని, వాటికి నిర్దేశిత గడువు మేరకు నోటీసులు ఇవ్వాలని, గడువు అనంతరం కూల్చి వేయడానికి సిద్ధంగా ఉండాలన్నారు. బిపిఎస్ చట్టం పరిధిలోకి వచ్చే వాటి లిస్టు వేరుగా చేసి, గైడ్ లైన్స్ వచ్చిన అనంతరం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ స్థలాల్లో, డ్రెన్లు, రోడ్లు ఆక్రమణలు చేస్తుంటే కార్యదర్శులు, అధికారులు నిర్లక్ష్యంగా ఉండడం సరికాదని, అందుకు భాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ రాంబాబు, డిసిపి సూరజ్ కుమార్, ఏసిపిలు, టిపిఎస్లు, టిపిబిఓలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# బాపట్ల బీచ్లో ఆకట్టుకుంటున్న జీఎస్టీ సైకత శిల్పం

బాపట్ల (చైతన్యరథం): జీఎస్టీ తగ్గింపుపై పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల్లో జీఎస్టీ తగ్గింపుపై అవగాహన కల్పించేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టాయి. ఈ క్రమంలోనే బాపట్ల జిల్లా కలెక్టర్ వినూత్న కార్యక్రమం చేపట్టారు. బాపట్ల జిల్లాలో బీచ్లకు పర్యాటకులు పెద్దఎత్తున క్యూ కడుతుంటారు. వీరందరికి తెలిసేలా సైకత శిల్పం ఏర్పాటు చేయాలని కలెక్టర్ వినోద్ కుమార్ నిర్ణయించారు. వెంటనే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భారీ సైకత శిల్పాలు ఏర్పాటు చేయడంతో పేరుగాంచిన విజయవాడకు చెందిన బాలాజీకి చెప్పి సైకత శిల్పం ఏర్పాటు చేయించారు. బాలాజీ రెండు రోజుల పాటు కష్టపడి అద్భుతంగా సైకత శిల్పాన్ని తీర్చిదిద్దాడు. నాలుగు రోజుల పాటు ఈ సైకత శిల్పం బీచ్ లో ఉంటుందని పర్యాటకులంతా ఈ సైకత శిల్పాన్ని చూడవచ్చని కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు.



## ప్రజా సమస్యల పరిష్కారం కోసం నేడు చీఫ్ విప్ జీవీ ప్రజాదర్బార్



వినుకొండ (చైతన్యరథం): నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి శుక్రవారం ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయంలో 'ప్రజాదర్బార్' నిర్వహిస్తున్నట్లు కార్యాలయ వర్గాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపాయి. ప్రజా దర్బార్కు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ముఖ్య అతిధులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని వెల్లడించారు. ఈ సందర్భంగా సమస్యలు ఉన్నవారు నేరుగా చీఫ్ విప్ జీవీని కలిసి సమస్యలు వివరించవచ్చని ఆయన కార్యాలయం ప్రతినిధులు సూచించారు. వినుకొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని 5మండలాల నుంచి ప్రజలు ప్రజాదర్బార్కు తరలివచ్చి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరి వద్ద విజ్ఞాపన పత్రాలు చీఫ్ విప్ జీవి స్వయంగా స్వీకరించి సాధ్యమైనంత మేరకు తక్షణమే పరిష్కారాలు చూపిస్తారని పేర్కొన్నారు. మిగిలిన వాటికి వినతుల ద్వారా వచ్చే సమస్యలు ఇక్కడి నుంచే విభాగాల వారీగా విభజించి సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు.

# మెప్మా వ్యవస్థలో పారదర్శకతకు ప్రాధాన్యం

**●అవినీతికి తావులేదు : ఎమ్మెల్యే గళ్మా మాధవి**



గుంటూరు (చైతన్యరథం) : మెప్మా వ్యవస్థలో పారదర్శకతకు ప్రాధాన్యమని అవినీతికి తావులేదని ఎమ్మెల్యే గళ్మా మాధవి వ్యాఖ్యానించారు. గురువారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మెప్మా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్మా మాధవి మాట్లాడుతూ... మెప్మా కార్యాలయాల పనితీరులో పారదర్శకత పూర్తిగా ఉండాలన్నారు. ప్రతి సీఈఓ, ప్రతి ఆర్పీతో, ప్రతి ఆర్పీ తమ పరిధిలోని గ్రూపులతో క్రమం తప్పకుండా మీటింగ్లు ఏర్పాటు చేసి, ఆ సమావేశాల మినిట్స్ను నమోదు చేసి సంబంధిత అధికారులకు నివేదించాల్సిన అవసరం ఉందన్నారు. మెప్మా వ్యవస్థలో డేటా పారదర్శకత పూర్తిగా లోపించిందని ఎమ్మెల్యే గళ్మా మాధవి పేర్కొన్నారు. వందల కోట్ల రూపాయల స్కామ్లకు సంబంధించిన ఫిర్యాదులు బయటకు వచ్చినా ఇప్పటికీ వ్యవస్థను సరిచేసే ప్రయత్నం జరగలేదన్నారు. బ్యాంకులు, సీఈఓలు, సీఎంఓలు వంటి అన్ని స్థాయిల్లో పారదర్శకత లేకుండా జరిగే అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే విధంగా కింది స్థాయిలో ఉన్న మెప్మా సిబ్బంది పనిచేస్తే వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. డ్వాక్రా పథకాన్ని రాష్ట్రానికి తీసుకువచ్చినది చంద్రబాబు నాయుడేనని ఎమ్మెల్యే గళ్మా మాధవి గుర్తు చేశారు. మహిళా సాధికారత కోసం రూపొందించిన ఈ వ్యవస్థను మరింత ప్రభావవంతంగా కొనసాగించడం అందరి బాధ్యత అని చెప్పారు. మహిళల ఆత్మనిర్భరత కోసం ఈ పథకం ఆయన ఆలోచనలో నుంచి పుట్టినదని, దాని స్ఫూర్తిని కాపాడే విధంగా వ్యవస్థను నడిపించాలని సూచించారు. "మెప్మా సిబ్బంది ఎవరైనా ప్రజల వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తే లేదా అవినీతి పద్ధతులు అనుసరిస్తే వారి లాగిన్లను వెంటనే రద్దు చేయాలి. మెప్మా, గుంటూరు పశ్చిమ లో పూర్తి పారదర్శకంగా ఉండాలన్నారు. ప్రతి రుణం మంజూరు, సభ్యుల పంపిణీ సమయంలో సంబంధిత డివిజన్ ప్రెసిడెంట్లను, ప్రజా ప్రతినిధులను పాల్గొనేటట్లు చూడాలని అన్నారు. ప్రతి నెలా సమావేశాలు నిర్వహించి వాటి మినిట్స్ సమర్పించాలని ఎమ్మెల్యే గళ్మా మాధవి తెలిపారు. ప్రజల కోసం పని చేయడం, న్యాయం చేయడం మన బాధ్యత. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో పారదర్శకతతో నిండిన పరిపాలన తప్పనిసరి" అని ఎమ్మెల్యే గళ్మా మాధవి అన్నారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్పై భారీ ర్యాలీ



నరసరావుపేట (చైతన్యరథం): 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్'లో భాగంగా వాణిజ్య పన్నుల శాఖ, పల్నాడు జిల్లా రవాణా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వాహనాలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. నరసరావుపేట పట్టణ పురవీధుల్లో భారీ ఎత్తున ద్విచక్ర వాహనాలు, త్రిచక్ర వాహనాలు, ట్రాక్టర్లు, కార్లు, సరకు రవాణా వాహనాలతో ర్యాలీ చేస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య పన్నుల శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామారావు, నరసరావుపేట మండల నోడల్ అధికారి పున్నరెడ్డి, పల్నాడు జిల్లా రవాణా అధికారి సంజీవ్ కుమార్ పాల్గొన్నారు.

# సర్వేపల్లిలో నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటు



సర్వేపల్లి, (చైతన్యరథం): నియోజకవర్గంలో స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వెల్లడించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ను మూలన పడేశారన్నారు. 2014–19 మధ్య రాష్ట్రంలో 2.29 లక్షల మంది శిక్షణ పొందారన్నారు. ఆదిశంకర కళాశాలలో రూ.22 కోట్లతో ఎక్విప్మెంట్ ఏర్పాటు చేయగా 9500 మంది శిక్షణ పొందారన్నారు. చంద్రబాబు నాయుడు చేసిన కృషి అంతా జగన్ రెడ్డి పాలనలో మట్టిలో కలిసిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్‌కు మళ్లీ మంచిరోజులొచ్చాయన్నారు. వివిధ రంగాల్లో శిక్షణ పొందడం ద్వారా యువత ఉపాధి అవకాశాలు పొందే అవకాశం ఉందన్నారు. వెంకటాచలం వద్ద 2 ఎకరాల్లో ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేసే సన్నాహాల్లో ఉన్నామన్నారు. రూ.2.29 కోట్లతో భవనాలు నిర్మించి రూ.43 లక్షలతో ఎక్విప్ మెంట్ తెచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానన్నారు.

# జీఎస్టీ సంస్కరణలతో అందరికీ మేలు



గిద్దలూరు, (చైతన్యరథం): ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణంలో కేంద్ర %డ% రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన అవగాహనా ర్యాలీ లో భాగంగా మార్కాపురం డివిజన్ ఆర్టీవో చందన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అమలు చేసిన జీఎస్టీ సంస్కరణలపై అవగాహన ర్యాలీలో పాల్గొని వాటి యొక్క ప్రాముఖ్యత ని క్లుప్తంగా వివరించారు ముఖ్య అతిథిగా ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి పాల్గొన్నార. ఆయన మాట్లాడుతూ ఈ అవగాహనా ర్యాలీ ముఖ్య ఉద్దేశం పేద, బడుగు వర్గాలకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది అని ముఖ్యంగా రైతులకు ట్రాక్టర్ పై స్పైర్ పార్ట్స్ పై, జీఎస్టీ రద్దు చశారన్నారు. గతంలో 12శాతం ఉండగా 5 శాతానికి తగ్గింది అని థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ 12 నుండి 5, లైట్ మోటర్ వెహికిల్స్ కి ఇంకా %జజ% బస్ లు మినీ బస్ లకు కూడా 28 శాతం నుండి 18 శాతం కి తీసుకురావడం జరిగింది ట్రాన్సుపోర్టు ఇన్సురెన్స్ 12 నుండి 5 కి తగ్గింది ప్రైవేటు వెహికిల్స్ చాలా వరకు రేట్లు తగ్గుతాయన్నారు. దీని వలన చాలా వరకు ట్రావెలింగ్ రేట్లు తగ్గడం వలన మనకు నిత్య అవసర రేట్లు కూడా తగ్గుతుంది ఈ ప్రభుత్వం ప్రజలను ఆదుకోవడం ఏ విధంగా మేలు చేయాలని మోడీ గారితోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మేలుచేశారు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అందరికీ తెలియచేయాలి అని ఇంతటి మంచి పథకం అమలు చేసిన ప్రధానమంత్రి మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు గిద్దలూరు నియోజకవర్గ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు అనంతరం జెండాను ఊపి ర్యాలీ ని ప్రాంభించారు కార్యక్రమంలో వీరితోపాటు మార్కాపురం, మాధవరవు, ఒంగోలు భాస్కర్ రావు,మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, మండల అధ్యక్షుడు మార్థాల సుబ్బారెడ్డి,మున్సిపల్ కమిషనర్ రమణబాబు, సొసైటీబ్యాంక్ చైర్మన్ బాల ఈశ్వరయ్య, పట్టణ అధ్యక్షుడు శెహషా వలి,11 వ వార్డ్ కౌన్సిలర్ లోక్కు రమేష్ , 2 వ వార్డ్ కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్, పిడతల రమేష్ రెడ్డి మండల, వార్డ్ ఇంచార్జులు, నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు చేయూత

## రోడ్డు ప్రమాద మృతుల కుటుంబానికి అండగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్



కలిగిరి, చైతన్యరథం): ఉదయగిరి నియోజకవర్గం లోని కలిగిరి మండలం, దూబగుంట గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన, చవలమూడి బాబు, మమత దంపతులు వారి కుమార్తెలు, వైభ, మేఘన, ద్విచక్ర వాహనంపై, కలిగిరికి ఆధార్ నమోదు నిమిత్తం వచ్చి తిరుగు ప్రయాణంలో దూబగుంటకు వెళుతుండగా, మార్గమధ్యంలోని తెల్లపాడు క్రాస్ రోడ్డు వద్ద, బుధవారం సాయంత్రం బోర్ వెల్స్ లారీ ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో చవలమూడీ బాబు, (34)మమత,(27) వారి కుమార్తె వైభ(8) ప్రమాద సంఘటనలోనే అక్కడికక్కడే మృతి చెందారు. మేఘన కు చేయి నుజ్జు నుజ్జు కావడం తోపాటు తీవ్ర గాయాల పాలయింది. ఈ ప్రమాద విషయాన్ని స్థానిక నాయకులు, పిచ్చ పాటీ చలపతి రెడ్డి, హాజరత్ రెడ్డి శివరామయ్య,పవన్ కళ్యాణ్, మాలకొండా రెడ్డి, ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ గారి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మండల నాయకులైన బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, రావులకొల్లు వెంగపనాయుడుకి, మృతుల కుటుంబానికి అండగా నిలవాలని ఎమ్మెల్యే ఆదేశాలు ఇచ్చారు. వెంటనే ఆత్మకూరులో చికిత్స పొందుతున్న మేఘన కు అత్యవసర చికిత్స అందించాలని నెల్లూరులోని కిమ్స్ వైద్యులకు ఎమ్మెల్యే ఫోన్ ద్వారా తెలియజేశారు. హుటాహుటిన ఆత్మకూరు నుండి మేఘనాను నెల్లూరుకు తరలించారు. కిమ్స్ వైద్యులు అత్యవసర చికిత్స అందిస్తున్నారు. అదేవిధంగా మృతుల కుటుంబానికి బోర్ వెల్స్ లారీ ద్వారా ఇన్సూరెన్స్ క్లైమ్ చేసే నిమిత్తం, ఎఫ్ ఐ ఆర్ నమోదు, పోస్టుమార్టం రిపోర్టు తదితర, పనులను స్థానిక నాయకులు దగ్గరుండి చేస్తున్నారు. ఈ కేసు నిమిత్తం అడ్వకేట్ ను నియమించి ఇన్సూరెన్స్ క్లైమ్ పై పర్యవేక్షిస్తున్నారు. అంతేకాకుండా మృతుల కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం 20వేల రూపాయలు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా స్థానిక నాయకులు అందజేశారు. మృతుల కుటుంబాలకి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఇచ్చిన అండను, పలువురు ప్రశంసిస్తున్నారు.



కర్నూలులో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కనిగిరి 565 జాతీయరహదారిని వర్చ్యువల్‌గా ప్రారంభిస్తున్న సందర్భంగా ధన్యవాదములు తెలుపుతూ కనిగిరిలో ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి నాయకత్వంలో బైకులు, ఆటో, కార్లతో చేపట్టిన సంఘీభావ ర్యాలీ లో పాల్గొన్న కూటమి శ్రేణులు

# రాజంపేటలో మంత్రి లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం

రాజంపేట, (చైతన్యరథం): రాజంపేట టీడీపీ పార్టీ ఇన్‌చార్జి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో రాజంపేట టీడీపీ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గూగుల్ సంస్థను తీసుకువచ్చి, రాష్ట్ర విద్యా రంగానికి కొత్త వెలుగు, పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు ఉత్తమ భోజన వసతి కల్పిస్తున్నందుకు రాష్ట్ర యువనాయకులు, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం జరిగింది.



# రవాణాశాఖ ఆధ్వర్యంలో జీఎస్టీ ఉత్సవ్

## వెంకటాచలం టోల్ ప్లాజా వద్ద ప్రజలకు అవగాహన కల్పిస్తూ స్టాల్స్ ఏర్పాటు

వెంకటాచలం, (చైతన్యరథం): వాహనాల ధరలపై జీఎస్టీ తగ్గింపు అవగాహన కల్పించే కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఒక్కో వాహనం ధరలో రూ.10 వేలు నుంచి రూ.1.20 లక్షల వరకు ధర తగ్గుతోందని, ప్రజలు అవగాహన పెంచుకోవాలని సోమిరెడ్డి పిలుపునిచ్చారు. నిత్యావసర వస్తువుల ధరలు సైతం తగ్గాయని, గ్రామ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నం చేయాలని సంబంధిత అధికారులకు సూచనజీఎస్టీ తగ్గింపు అమలు విషయంలో దుకాణాలు, వ్యాపార సంస్థలపై అధికారుల పర్యవేక్షణ పెట్టాలని ఆదేశించారు.



# జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు మేలు

## పుంగనూరు టీడీపీ ఇన్చార్జి చల్లా బాబు

పుంగనూరు, (చైతన్యరథం):పుంగనూరు నియోజకవర్గం పుంగనూరు పట్టణంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా ముడెప్ప సర్కిల్ నుండి ఎన్టీఆర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. పుంగనూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి చల్లా బాబురెడ్డి దుకాణాల యాజుమానులను సామాన్య ప్రజలను కలిసి జీఎస్టీ సంస్కరణలతో కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



# డబుల్ ఇంజన్ సర్కార్‌తో జెట్ స్పీడ్‌గా అభివృద్ధి

## కర్నూలులో జరిగిన సూపర్ జీఎస్టీ సభలో పాల్గొన్న దగ్గుపాటి ప్రసాద్ వెల్లడి



అనంతపురం, (చైతన్యరథం): డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రంలో జెట్ స్పీడ్‌గా అభివృద్ధి జరుగుతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. కర్నూలు జిల్లాలో జరిగిన సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఇప్పటికే నాలుగు రోజులుగా ప్రధాని సభ ఏర్పాట్లలో ఆయన పాల్గొన్నారు. ప్రధాని మోదీ రాయలసీమ ప్రాంతానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాయలసీమలోని పుణ్యక్షేత్రాల గురించే కాకుండా ప్రజల గురించి ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారన్నారు. భారత దేశానికి ప్రధాన మంత్రి మోదీ, ఏపీకి ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక వరం లాంటివారన్నారు. వారు ప్రతి నిత్యం అభివృద్ధి కోసం పరితపిస్తున్న నాయకులన్నారు. అలాంటి ఇద్దరు గొప్ప నాయకులతో కలిసి ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రి నారా లోకేష్ కృషితో గూగూల్ ఏఐ డేటా సెంటర్ ను విశాఖకు తీసుకొస్తున్నారన్నారు. ఈ సంస్థ రాకతో ఏపీకి ప్రపంచ పటంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో ప్రధాన మంత్రి సహకారంతో రాష్ట్రంలో మరిన్ని అద్భుతమైన ప్రాజెక్టులు వస్తాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆశాభావం వ్యక్తం చేశారు.



# గురుకుల పాఠశాలలో మంత్రి సవిత తనిఖీ

కర్నూలు, (చైతన్యరథం): పత్తికొండ నియోజకవర్గం వెల్దుర్తి మండలం లోని ఎంజేపీ గురుకుల పాఠశాలను రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత ఆకస్మికంగా తనిఖీ చేసిన హాస్టల్‌కు వెళ్ళారు. విద్యార్థినులతో కలిసి హాస్టల్‌లో అధ్యాపకులుబోధన తీరు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లో భోజనం ఎలా ఉంది, హాస్టల్లో మీకు ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. స్టోర్ రూమ్‌ను ఎప్పటికప్పుడు పరిశుభ్రతగా ఉంచాలన్నారు. స్టోర్‌లో ఉన్న వస్తువులను క్షుణ్ణంగా పరిశీలించారు. హాస్టల్ పరిసరాలను పరిశుభ్రతగా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రగతే ఏపీ సీఎం చంద్రబాబు ధ్యేయం

## చిత్తూరు ఎంపీ దగుమళ్ల ప్రసాదరావు వెల్లడి



చిత్తూరు, (చైతన్యరథం): చిత్తూరు పార్లమెంటు పరిధిలో ఎల్పీజీ గ్యాస్ సేవలను వేగవంతం చేయడంతో పాటు గ్యాస్ సిలిండర్లను సకాలంలో ప్రజలకు చేరువ చేసేందుకు చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, పూతలపట్టు మండలంలో 200 కోట్లతో ఇండియన్ ఆయిల్ ఎల్పీజీ బాట్లింగ్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. అదే సమయంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వీలవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్లోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహాయ సహకారాలు అందిస్తుండగా రాష్ట్ర ప్రగతే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, పూతలపట్టు మండలం, ఎర్ర చెరువు పల్లెలో 200కోట్ల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఆయిల్ ఎల్పిజి బాట్లింగ్ ప్లాంట్ ను కర్నూలు నుంచి దేశ ప్రధాని నరేంద్ర మోడీ.., గవర్నర్ అబ్దుల్ నజీర్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తో కలిసి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. అదేవిధంగా పూతలపట్టు మండలం, ఎర్ర చెరువు పల్లెలో నూతనంగా ఏర్పాటుచేసిన %ట్రా+% బాట్లింగ్ ప్లాంట్ కూడా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళి మోహన్ , ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పియూష్ మిట్టల్ .. ఫిజికల్ గా ప్రారంభించారు. అంతేకాకుండా ఎల్పిజి ఫిల్లింగ్ స్టేషన్ పనితీరును వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పరిశీలించారు. ఉన్నత లక్ష్యంతో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన బాట్లింగ్ ప్లాంట్ సేవలను ప్రజలకు చేరువచేసి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాన్ని నెరవేర్చాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ప్లాంట్ అధికారులు, సిబ్బందికి సూచించారు. అనంతరం ఎంపీ దగ్గుమళ్ళ మీడియాతో మాట్లాడారు. 200 కోట్ల రూపాయలతో విలువైన అత్యాధునిక హంగులతో ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్ 60 వేల మెట్రిక్ టన్నుల బాట్లింగ్ సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్లో నాలుగు జిల్లాలు, తమిళనాడులో రెండు జిల్లాలు మరియు కర్ణాటకలో ఒక జిల్లాతో విస్తరించి ఉందని ఎంపీ తెలియజేశారు. 80 మంది పంపిణీ దారులు కలిగి ఉన్న ఈ ప్లాంట్..,7.2 లక్షలకు పైగా వినియోగదారులకు సేవలు అందించగలరని వివరించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్లాంట్ మేనేజర్ రామారావు ,చిత్తూరు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, సీనియర్ ఇండియన్ ఆయిల్ అధికారులు, ఎల్పీజీ పంపిణీదారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జీఎస్టీ సంస్కరణలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు

## కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి




కోవూరు, (చైతన్యరథం): జీఎస్టీ 2.0 సంస్కరణలతో వస్తు రవాణాలో కీలక పాత్ర పోషించే వాహనాల కొనుగోలు, మెయింటెనెన్స్ కాస్ట్ తగ్గడంతో సరుకుల రవాణా ఖర్చులు తగ్గి నిత్యావసర సరకుల ధరలు ప్రజలకు అందుబాటులోనికి వస్తాయని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జీఎస్టీ అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని వినియోగ వస్తువుల ధరలు పెరగడం మరియు తగ్గడంలో రవాణా రంగం పాత్ర గురించి ఈ సందర్భంగా ఆమె గణాంకాలతో సహా వివరించారు. కేవలం గూడ్స్ ట్రాన్ పోర్ట్ రంగమే కాకుండా బస్సులు, మినీ బస్సుల కొనుగోలు పై గతంలో 28శాతం వున్న జివిస్టి 18 శాతానికి తగ్గడంతో ప్యాసింజర్ ట్రాన్స్ పోర్ట్ రంగానికి కూడా ఎంతో మేలు జరిగిందన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణలు లాజిస్టిక్ రంగానికి వరం లాంటివన్నారు జివిస్టి 2.0 సంస్కరణలతో ట్రాక్టర్ల తగ్గడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. గతంలో ఒక ట్రాక్టర్ కొనే రైతు రెండవ ట్రాక్టర్ కొనేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. ట్రాన్స్ పోర్ట్ వాహనాల ఇన్సూరెన్స్ పై గతంలో వున్న 18 శాతం జీఎస్టీని 05 శాతానికి తగ్గించడం శుభ పరిణామమన్నారు. అన్ని రకాల వస్తువులపై ధరలు తగ్గించి ప్రజల కొనుగోలు శక్తి పెంచి దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా కృషి చేస్తున్న ప్రధానమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రంలోని కూటమి ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందిస్తునసీఎం చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి ధన్యవాదాలు తెలియచేసారు. జీఎస్టీ తగ్గింపుతో ధరలు తగ్గి వ్యాపారస్థులతో పాటు వినియోగదారులు కూడా సంతోషంగా వున్నారన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలలో జీఎస్టీ తగ్గింపుతో కలిగే ప్రయోజనాలను అధికారులు ప్రజలకు వివరించాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలతో గత 22 వ తేదీ నుంచి గ్రామ గ్రామాన అటు వ్యాపారస్థులకు యిటు ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి కార్తీక్, బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వవ్వేరు బ్యాంక్ ఛైర్మన్ దొడ్ల విజయలక్ష్మి, బుచ్చి అగ్రికల్చర్ కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మెన్ ఏటూరి శివరామ కృష్ణా రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు ్స్రా శ్రీవా స రావు, ్స్టర్ ఇంచార్జ్ రామానాయుడు, ైస్చైర్మన్ ఖాన్ నస్రీన్ ఖా, జనసేన నాయ ు చిప్పడి శ్రీనివాస ు రెడ్డి, మాధవరావు, బిజెపి నాయకులు కాసా శ్రీనివాసులతో పాటు బుచ్చి పట్టణ కౌన్సిలర్లు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోవా తీరంలో ప్రధాని దీపావళి

## వేడుకలకు సిద్ధమవుతున్న నౌకాదళం



ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏటా దీపావళి వేడుకలను సరిహద్దుల్లో గస్తీ కాసే జవాన్లతో కలిసి చేసుకుంటున్న విషయం తెలిసిందే. ఈసారి కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగించనున్నారు. ఈ ఏడాది గోవా తీరంలోని నౌకాదళ సిబ్బందితో దీపావళి వేడుకలు చేసుకోనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఆంగ్ల మీడియా కథనం వెల్లడించింది.

పహల్గాం దాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో భారత్ సాధించిన విజయాన్ని నౌకాదళ సిబ్బందితో కలిసి ప్రధాని వేడుకలు చేసుకోనున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. 2014లో అధికారంలోకి వచ్చినప్పటినుంచి మోదీ ఏటా సరిహద్దుల్లో సైనికులతో కలిసి దీపావళి వేడుకలు చేసుకుంటున్నారు. సైనిక దుస్తులు ధరించి.. దళాలతో ముచ్చటించి, వారికి స్వీట్లు తినిపించి సరదాగా గడుపుతూ వారిలో స్ఫూర్తిని నింపుతున్నారు. 2014లో మోదీ తొలిసారి సియాచిన్లో సైనికులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు.

2018లో దీపావళి రోజున ఉత్తరాఖండ్ లోని ఇండో–టిబెటన్ బోర్డర్ పోలీసులతో ముచ్చటించారు. 2022లో కార్గిల్‌లో, 2023లో చైనా సరిహద్దులోని లేప్చా (హిమాచల్ ప్రదేశ్) సైనిక శిబిరంలో వేడుకలు చేసుకున్నారు. ఇక, గతేడాది కచ్‌లోని సర్ క్రీక్ ప్రాంతంలో విధులు నిర్వర్తిస్తున్న సరిహద్దు భద్రతా దళం, ఆర్మీ, నేవీ, వాయుసేన సిబ్బందిని కలిసి వారితో వేడుకలు వేసుకున్నారు.

# బిహార్ ఎన్నికల్లో తెగని సీట్ల పంచాయితీ

## లాలూతో కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, రాహుల్ మంతనాలు

బిహార్ తొలి దశ ఎన్నికలకు నామినేషన్ల గడువు దగ్గర పడుతున్నప్పటికీ ప్రతిపక్ష మహాగడ్‌బంధన్ పార్టీల మధ్య సీట్ల సర్దుబాటుపై ప్రతిష్టంభన కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌తో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్లో సంప్రదింపులు మొదలు పెట్టినట్లు తెలిసింది. సీట్ల సర్దుబాటుపై చర్చించినట్లు సమాచారం. సీట్ల పంపకాల్లో ముందున్న ఎన్డీయే కూటమి పార్టీలు ఇప్పటికే తమ అభ్యర్థులను ప్రకటిస్తున్నాయి. అయినప్పటికీ విపక్ష ఇండియా కూటమిలో పార్టీలు మాత్రం సీట్లపై ఏకాభిప్రాయానికి రావడం లేదు. కాంగ్రెస్‌కు దాదాపు 50 సీట్లు ఇచ్చేందుకు ఆర్జేడీ సిద్ధంగా ఉందని, కాంగ్రెస్ మాత్రం కనీసం 60 స్థానాలు కేటాయించాలని పట్టుపడుతున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో తమ పార్టీకి పట్టున్న స్థానాలను వదులుకునేందుకు ఆర్జేడీ సిద్ధంగా లేకపోవడంతో సీట్ల కేటాయింపు విషయం కొలిక్కి రావడం లేదని తెలుస్తోంది. దీనిపై రాష్ట్రస్థాయిలో ఇరు పార్టీల నేతలు జరిపినా చర్చలు సఫలీకృతం కాకపోవడంతో రంగంలోకి



దిగిన కాంగ్రెస్ అగ్రనేతలు లాలూతో చర్చలు జరుపుతున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

# గుజరాత్ మంత్రుల మూకుమ్మడి రాజీనామా

## నేడు కొలువుతీరనున్న కొత్త మంత్రివర్గం



గుజరాత్ ప్రభుత్వంలోని మంత్రులంతా రాజీనామా చేశారు. ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మినహా మిగతా వారంతా పదవిని వీడారు. మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణకు వీలుగా మంత్రులు ఈ నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం మధ్యాహ్నం నూతన క్యాబినెట్ కొలువుదీరనుంది. గురువారం ముఖ్యమంత్రి నివాసంలో నేతలంతా సమావేశమయ్యారు. ఆ భేటీలో భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ పాల్గొన్నారు. పటేల్, బన్సల్ ప్రతి మంత్రిని విడివిడిగా కలిశారు. రాజీనామా అడిగేముందు అగ్రనాయకత్వం నిర్ణయాన్ని వెల్లడించారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ రాజీనామాలను ముఖ్యమంత్రి ఆమోదించారు. వ్యవస్థాగత, రాజకీయ సవాళ్లను ఎదుర్కొనే లక్ష్యంతో రాష్ట్ర క్యాబినెట్‌ను పునర్వ్యవస్థీకరించాలనే ప్రణాళికలో భాగంగా ఈ రాజీనామా ప్రక్రియ చోటుచేసుకున్నట్లు పార్టీ నేతలు మీడియాకు వెల్లడించారు. పాత నేతల స్థానంలో కొత్తవారిని తీసుకుంటారు. అందుకోసం గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌తో సీఎం భేటీ అవుతారు. కొత్త మంత్రివర్గ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని ఈ సందర్భంగా కోరతారు. పాతవారిలో హర్ష్ సాంఘ్వీ రిషికేశ్ పటేల్‌ను తిరిగి మంత్రివర్గంలోకి తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రితో కలిపి గుజరాత్ మంత్రివర్గ సభ్యుల సంఖ్య 17. వీరిలో ఎనిమిది మందికి క్యాబినెట్ హోదా ఉంది. గుజరాత్ అసెంబ్లీలో సభ్యుల సంఖ్య 182. నిబంధన ప్రకారం.. గుజరాత్లో మంత్రుల సంఖ్య 27 వరకు ఉండొచ్చు, లేకపోతే అసెంబ్లీ సంఖ్యాబలంలో 15 శాతం మందిని మంత్రులుగా నియమించుకునే వీలు ఉంది. ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ 2021లో తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. 2022, డిసెంబర్ 12న రెండోసారి ఆ పదవిని చేపట్టారు.

# కర్ణాటకలో ఇంటి సహాయకుల బిల్లు

## - వారానికి 48 పనిగంటలు, ప్రసూతి ప్రయోజనాలు



ఇంటి సహాయకుల నియామకానికి సంబంధించి కర్ణాటక ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఒప్పందం లేకుండా సహాయకుల నియామకంపై నిషేధం, వారికి కనీస వేతనాలు చెల్లించే ప్రతిపాదిత బిల్లును రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసింది. దీని ప్రకారం, నిబంధనలు ఉల్లంఘించే సహాయకులను నియమించుకునే సర్వీస్ ప్రొవైడర్లు లేదా ఏజెన్సీలకు కనిష్టంగా మూడు నెలల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది. సహాయకులను నియమించుకునే సందర్భంలో కార్మికుడు, ఉద్యోగం కల్పించే వారిమధ్య తప్పనిసరిగా లిఖిత పూర్వక ఒప్పందం ఉండాలి. నిబంధనల ప్రకారం కార్మిక చట్టం ప్రమాణాలు పాటించాలి. కార్మికుడి పేరు, పని స్వభావం. సమయం, భత్యం, ఇతర ప్రయోజనాలు ఏంటనే విషయాలను పేర్కొనాలి. ప్రతిపాదిత బిల్లు ప్రకారం పని గంటలు వారంలో 48 గంటలు మించకూడదు. వారానికి ఒకపూర్తి సెలవు లేదా రెండు సగం రోజులు సెలవు ఇవ్వాలి. వార్షిక వేతనంతో కూడిన సెలవులు, ప్రసూతి ప్రయోజనాలు కల్పించాలి. కనీస వేతనానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన వేతనాలను యజమాని చెల్లించాలి. ఇందులో స్త్రీ పురుష కార్మికులకు వివక్ష లేకుండా ఒకేవిధంగా ఇవ్వాలి. ఉపాధి కల్పించే సంస్థలు, సర్వీస్ ప్రొవైడర్లు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. కార్మికులు/సహాయకులను చేర్చుకున్న నెలరోజుల్లో వారి వివరాలు నమోదు చేయాలి.

# మహానగరాల్లో చెత్త నిర్వహణ అధ్వాన్నం

## బయోకాన్ ఫౌండర్ మజుందార్ షా పోస్టు వైరల్

బెంగళూరు రోడ్ల పరిస్థితిపై ప్రముఖ ఔషధ తయారీ సంస్థ బయోకాన్ లిమిటెడ్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ షా ఇటీవల ఓ పోస్టు పెట్టిన సంగతి తెలిసిందే. తాజాగా ఆమె భారత్‌లో చెత్త నిర్వహణపై పెట్టిన పోస్టు వైరల్ అవుతోంది. ముంబయి, దిల్లీ, బెంగళూరు వంటి పెద్ద నగరాల్లో ఇలాంటి పరిస్థితి ఉండటంపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా చెత్త అనేది ఒక తీవ్రమైన సమస్య అంటూ ఆమె గురువారం ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. పెద్ద నగరాల్లోని మున్సిపాలిటీలు కూడా దీన్ని పరిష్కరించలేకపోవడంపై అసహనం వ్యక్తంచేశారు. ఇందౌర్, సూరత్, ముంబయి, ఢిల్లీ, బెంగళూరు వంటి నగరాల పేర్లను ఆమె ప్రస్తావించారు. ఇది చాలా దయనీయమైన పరిస్థితి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇలాంటి విషయాలపై ప్రజలకు అవగాహన లేకపోవడాన్ని ఆమె ప్రశ్నించారు. ప్రజలు, పాలనాధికారుల నిర్లక్ష్యానికి ఇదే నిదర్శనం అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

ముంబయి బాంద్రాలోని ఓ ప్రాంతంలో, పడి ఉన్న చెత్తను ఉద్దేశిస్తూ జర్నలిస్టు సుచేతా దలాల్ పెట్టిన పోస్టుకు మజుందార్ షా స్పందించారు. గత కొంతకాలంగా బెంగళూరు రోడ్ల పరిస్థితిపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దీనిపై మజుందార్ షా పెట్టిన పోస్టు వైరల్ అయ్యింది. నగరంలోని రోడ్లు, చెత్తపై బయోకాన్ పార్కుకు వచ్చిన ఓ విదేశీ విజిటర్, చేసిన వ్యాఖ్యలతో తాను ఇబ్బందిపడ్డానని ఆమె వెల్లడించారు. దీనిపై ఎందుకు తగిన చర్యలు తీసుకోలేకపోతున్నారో అర్థంకావడం లేదంటూ ఆయన పేర్కొన్నారని తెలిపారు. ఈ పోస్టుపై కర్ణాటక మంత్రి ప్రియాంక ఖర్గే స్పందించారు. బెంగళూరులో అభివృద్ధి శరవేగంగా జరుగుతోందన్నారు. మౌలిక సదుపాయాలకు అవసరమైనవన్నీ చేస్తున్నామన్నారు.

# న్యాయనిపుణులతో దరాప్తు జరగాలి

## - ఎయిర్ ఇండియా పైలెట్ తండ్రి కోర్టులో పిటిషన్

## - ఎయిర్ ఇండియా విమాన ప్రమాద విచారణలో కొత్తమలుపు



ఈ ఏడాది జూన్లో అహ్మదాబాద్లో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనలో 260 మంది మృతి చెందారు. ప్రధాన పైలట్ కెప్టెన్ సుమీత్ సబర్వాల్, కో–పైలట్ క్లైవ్ కుందర్ కూడా మరణించిన వారిలో ఉన్నారు. తాజాగా ఈ కేసులో న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు కోరుతూ సుమీత్ సబర్వాల్ తండ్రి పుష్కరాజ్ సబర్వాల్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. భారత పైలట్ల సమాఖ్య సైతం ఈమేరకు పిటిషన్ దాఖలు చేసింది. ఎయిరిండియా విమాన ప్రమాదంపై ప్రాథమిక దర్యాప్తు లోపభూయిష్టంగా ఉందని పిటిషనర్లు విమర్శించారు. దర్యాప్త బృందం ప్రధానంగా పైలట్ల పైనే దృష్టి సారించిందని ఆరోపించారు. ఈ విషాదానికి దారితీసిన సాంకేతిక విధానపరమైన అంశాలను పరిశీలించడంలో విఫలమైందన్నారు. "నివేదికలోని ఎంపిక చేసిన భాగాలను బహిర్గతం చేయడం ద్వారా వాస్తవాలను తప్పుదోవ పట్టించడం.. ముఖ్యంగా పైలట్లను లక్ష్యంగా చేసుకోవడం వంటివి అసలైన కారణాలను గుర్తించడాన్ని కష్టతరం చేస్తాయి" అని పిటిషనర్లు పేర్కొన్నారు. 'విమాన ప్రమాదాల దర్యాప్త బ్యూరో' నియంత్రణలోని దర్యాప్త బృందం కూర్పునూ ప్రశ్నించారు. ఇందులో డీజీసీఏ, విమానయాన అధికారులే ఉన్నారని చెప్పారు. ఏ వ్యక్తి కూడా తన సొంత కేసులో న్యాయమూర్తిగా ఉండకూడదనే సహజ న్యాయ సూత్రాన్ని ఇది ఉల్లంఘిస్తోందన్నారు. పైలట్గా సభర్వాల్కు విస్తృత అనుభవం ఉందని, 30 ఏళ్ల కెరీర్లో ఒక్క మచ్చ కూడా లేదని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు విశ్రాంత జడ్జి నేతృత్వంలో... స్వతంత్ర నిపుణుల కమిటీలో న్యాయ పర్యవేక్షణలో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన వెంటనే కూలిపోయింది. ఈ ప్రమాదంపై ఏఏఐబీ జూలైలో తన ప్రాథమిక నివేదికను విడుదల చేసింది. రెండు ఇంజిన్లకు ఇందన సరఫరా నిలిచిపోవడం వల్లే విమానం కూలిపోయిందని పేర్కొంది. ఇంధన సరఫరాను ఎందుకు ఆపావని ఒక పైలట్ ప్రశ్నించగా, తాను ఆపలేదని మరో పైలట్ సమాధానమివ్వడం కాక్‌పిట్ వాయిస్ రికార్డర్లో నమోదైందని తెలిపింది. ఇది కాస్తా పైలట్ల లోపం ఉందనే ఊహాగానాలకు దారితీసింది. ఈ నివేదికను పైలట్ సంఘాలు తీవ్రంగా విమర్శించాయి. పైలట్లపై నిందలు దురదృష్టకరమని సుప్రీం కోర్టు సైతం వ్యాఖ్యానించింది.

# పాక్ సొమ్ముకు కక్కుర్తి!

## - భారత్‌తో సంబంధాలు చెడగొట్టిన ట్రంప్
## - అమెరికా మాజీ రాయబారి రహామ్ కీలక వ్యాఖ్యలు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ఆ దేశ మాజీ రాయబారి ఒకరు సంచలన ఆరోపణలు చేశారు. పాకిస్థాన్ సొమ్ము కోసం ట్రంప్ అహంభావంతో వ్యవహరిస్తున్నారన్నారు. అందుకోసం భారత్-అమెరికా సంబంధాలను కూడా చెడగొట్టారని ఆరోపించారు. జపాన్‌లో అమెరికా మాజీ రాయబారి రహామ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "చైనాను ఎదుర్కోవడంలో అగ్రరాజ్యానికి భారత్ అత్యంత కీలకమైన భాగస్వామి. ఆ విషయాన్ని గుర్తించకుండా అధ్యక్షుడు ట్రంప్ అహం చూపిస్తున్నారు. 40ఏళ్ల వ్యూహాత్మక ప్రణాళికను, దౌత్య సంబంధాలను ఆయన వదులుకుంటున్నారు. భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ చేసింది తానేనంటూ ట్రంప్ చేసిన వాదనను భారత ప్రధాని మోదీ అంగీకరించడం లేదు. ఇక, పాక్‌నుంచి ట్రంప్ కుమారుడికి భారీ మొత్తంలో డబ్బు అందుతోంది. ఈ కారణాల వల్లే భారత్-అమెరికా సంబంధాలను ట్రంప్ చెడగొడుతున్నారు. ట్రంప్ చేసిన భారీ తప్పిదాన్ని చైనా తమకు అనుకూలంగా మార్చుకుంటోంది" అని ఇమాన్యుయేల్ ఆరోపించారు. ఈ ఏడాది ఏప్రిల్లో పాకిస్థాన్ క్రిప్టో కౌన్సిల్‌తో అమెరికా వ్యాపారవేత్త జాక్ విట్కాఫ్ మధ్య బిజినెస్ డీల్ జరిగింది. విట్కాఫ్ కంపెనీలో ట్రంప్ కుమారుడు జూనియర్ ట్రంప్, అల్లుడు జేర్డ్ కుష్నర్ వాటాదారులుగా ఉన్నట్లు వార్తలు వచ్చాయి. దీన్ని ఉద్దేశిస్తూనే ఇమాన్యుయేల్.. ట్రంప్‌పై విమర్శలు గుప్పించారు. ఇమాన్యుయేల్ గతంలో ఒబామా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో వైట్ హౌస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా పనిచేశారు.

**ట్రంప్ మళ్లీ పాతపాటే...**

ఇదిలాఉండగా భారత్-పాకిస్థాన్ కాల్పుల విరమణకు సంబంధించి ట్రంప్ మళ్లీ పాత పాటే పాడారు. యుద్ధం ఆపకపోతే 200శాతం టారిఫ్‌లు విధిస్తానని ఈ దేశాలను తాను హెచ్చరించానన్నారు. వాణిజ్యంతోనే తాను భారత్-పాక్ ఉద్రిక్తతలను తగ్గించానని తెలిపారు. ఓ డిన్నర్ ఈవెంట్‌లో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా భారత్‌కు కొత్తగా నియమితులైన అమెరికా రాయబారి సెర్గియో గోర్ గురించి ప్రస్తావించారు. "గోర్ గొప్పగా పనిచేస్తున్నారు. ఆయన భారత్‌లో అమెరికాకు మంచి ప్రాతినిధ్యం వహిస్తారు" అని పేర్కొన్నారు.

# భారత్ తరఫున అఫ్గాన్ యుద్ధం


## - పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ కీలక వ్యాఖ్యలు



పాకిస్థాన్- అఫ్గానిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతలు తలెత్తిన సంగతి తెలిసిందే. ఇరుదేశాల సైనికుల మధ్య జరిగిన దాడుల్లో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. అఫ్గాన్ దాడులను ఉద్దేశిస్తూ పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ తరఫున అఫ్గాన్ పరోక్ష యుద్ధం చేస్తుందంటూ నిందలు మోపే ప్రయత్నం చేశారు. దాడుల నేపథ్యంలో పాక్- అఫ్గాన్ల మధ్య 48 గంటల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. దీనిపై కూడా ఆసిఫ్ సందేహం వ్యక్తం చేశారు. నిర్ణయాలు కాబుల్లో కాకుండా న్యూఢిల్లీలో తీసుకుంటున్నారని ఆరోపించారు. అఫ్గాన్‌లో భారీగా దాడులు జరిగాయి. స్నేహపూర్వక దేశాల జోక్యం తర్వాత కాల్పుల విరమణకు వారు అంగీకరించారు. కానీ, అది పేలవంగా ఉంది. ఇది ఎక్కువ కాలం ఉంటుందని అనుకోవడం లేదు' అని అన్నారు. అఫ్గాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాఖీ ఇటీవల భారత్‌లో పర్యటించడంపై కూడా పాక్ మంత్రి అక్కసు వెళ్లగక్కారు. ముత్తాఖీ ఆరు రోజుల పర్యటనలో పలు ప్రణాళికలు చేశారంటూ వ్యాఖ్యానించారు. ఈ పర్యటన వాణిజ్యం, ద్వైపాక్షిక సంబంధాలతో పాటు ఇతర ఉద్దేశాలను కలిగి ఉందన్నారు. ఇక, ఈ ఉద్రిక్తతలను మరింత తీవ్రతరం చేయొద్దంటూ ఆసిఫ్ అఫ్గాన్‌కు హెచ్చరికలు చేశారు. గత కొన్ని రోజులుగా పాక్- అఫ్గాన్ సరిహద్దులో ఇరుదేశాల దళాల మధ్య తీవ్రమైన దాడులు జరిగాయి. ఈ దాడుల్లో అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలోనే తాజాగా కాల్పుల విరమణను ఇరుదేశాలు ప్రకటించాయి. కాల్పుల విరమణ సమయంలో ఇరుపక్షాలు నిర్మాణాత్మకమైన చర్చలు జరుపుతాయని పాక్ విదేశాంగ శాఖ పేర్కొంది. ఇందులో సానుకూలమైన పరిష్కారం లభిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేసింది. ఇక, పాక్ కాల్పుల విరమణను ఉల్లంఘించకపోతే.. తమ దళాలు సంయమనం పాటించాలని తాలిబన్ ప్రభుత్వం వెల్లడించింది.

# వెనుజువెలాపై సీఐఏ కన్ను!

## - సీక్రెట్ ఆపరేషన్‌కు అనుమతి ఇచ్చానన్న ట్రంప్
## - 'మత్తు' నియంత్రణకు మరిన్ని దాడులని హెచ్చరిక



అమెరికాలోకి అక్రమంగా మాదక ద్రవ్యాలు రావడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదటి నుంచీ ఆగ్రహం వ్యక్తంచేస్తోన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కరేబియన్ సముద్రంలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా పడవలపై ఇటీవల అమెరికా సైన్యం పలుమార్లు దాడులు చేసింది. ఈ నేపథ్యంలో ట్రంప్ కీలక విషయం బయట పెట్టారు. వెనెజువెలాలో రహస్య కార్యకలాపాలు నిర్వహించేందుకు తాను సీఐఏకి అధికారికంగా అనుమతిచ్చినట్లు తెలిపారు. బుధవారం ఓవెల్ కార్యాలయంలో మాట్లాడుతూ ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నారనే దానిపై స్పష్టతనిచ్చారు. వెనెజువెలా నుంచి పెద్ద మొత్తంలో మాదకద్రవ్యాలు వస్తున్నాయన్నారు. సముద్రం ద్వారా వస్తున్న వాటిని అడ్డుకోవడంతోపాటు ఆ దేశ ప్రజలు ఇక్కడ నేరాలకు పాల్పడి యూఎస్ జైళ్లలో ఉంటున్నారన్నారు. ఈ క్రమంలో వారు మరిన్ని దాడులకు ప్రణాళికలు చేస్తున్నట్టు తెలిపారు. ఇక, వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోపై చర్యలు తీసుకొనే అధికారం సీఐఏకు ఉందా? అనే ప్రశ్నకు స్పందించేందుకు ట్రంప్ నిరాకరించారు. ట్రంప్ ప్రకటనకు ముందే ది న్యూయార్క్ టైమ్స్ ఈ విషయాన్ని వెల్లడించింది. ట్రంప్ చర్యలను డెమొక్రటిక్ సెనెటర్ జీన్ షాహీన్ తప్పుబట్టారు. మాదక ద్రవ్యాలపై కఠిన చర్యలకు తాను మద్దతిస్తానన్నారు. కానీ, కాంగ్రెస్ అనుమతి తీసుకోకుండా ఆ దేశంలో రహస్య కార్యకలాపాల కోసం సీఐఏకు అధికారం ఇవ్వడంతో పాటు పడవలపై దాడులు చేయించడం సరికాదన్నారు. ట్రంప్ పరిపాలన అమెరికాను మరొక సంఘర్షణలోకి నడిపిస్తోందని ఆందోళన వ్యక్తంచేశారు. వెనెజువెలా ముఠాల నుంచి మాదక ద్రవ్యాలు అమెరికాను ముంచెత్తుతున్నాయని ట్రంప్ మొదటినుంచి చెబుతున్నారు. ఆ ముఠాలను అంతం చేసేందుకు ఇటీవల సైన్యాన్ని రంగంలోకి దింపారు. కరేబియన్ సముద్రంలో భారీ యుద్ధ నౌకలు, జలాంతర్గాములు, అత్యాధునిక ఫైటర్ జెట్లను మోహరించారు. ఇప్పటివరకు యూఎస్ దళాలు ఐదు పడవలను ధ్వంసం చేశాయి. తమ దళాలు జరిపిన దాడుల్లో పలువురు మరణించారంటూ ట్రంప్ స్వయంగా పేర్కొనడం తెలిసిందే.

# చైనా కరెన్సీలో భారత చెల్లింపులు

## - స్పష్టం చేసిన రష్యా ఉప ప్రధాని నొవాక్



రష్యా చమురు కొనుగోళ్లకు చైనా కరెన్సీ యువాన్‌లో భారత్ చెల్లింపులు చేస్తోంది. ఈ విషయాన్ని రష్యా ఉప ప్రధాని అలెగ్జాండర్ నొవాక్ వెల్లడించారు. అయితే అది స్వల్ప మొత్తంలోనేనని, ఎక్కువశాతం లావాదేవీలు రూబుల్స్‌లోనే జరుగుతున్నాయని స్థానిక మీడియా సంస్థతో మాట్లాడారు. రష్యా చమురుకు భారత్ రెండో అతిపెద్ద కొనుగోలుదారుగా ఉన్న సంగతి తెలిసిందే. ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య ప్రారంభించిన తర్వాత ఈ చమురు కొనుగోలు భారీగా పెరిగాయి. దాంతో రష్యాపై పాశ్చాత్య దేశాలు ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. అప్పటినుంచి వ్యాపార లావాదేవీల కోసం ప్రత్యామ్నాయ కరెన్సీలు యువాన్, యూఏఈ దిర్హామ్ వాడకం పెరిగింది. ఇదిలాఉంటే.. సెప్టెంబర్‌లో రష్యానుంచి చమురు కోసం భారత్ 2.5 బిలియన్ యూరోలను వెచ్చించింది. అంతకుముందు నెలతో పోలిస్తే అది 14 శాతం తక్కువ కావడం గమనార్హం.

**నయారా ఎనర్జీపై యూకే ఆంక్షలు..**

రష్యా చమురురంగం, భారత్‌కు చెందిన ఇండియన్ పెట్రోలియం సంస్థ నయారా ఎనర్జీ లిమిటెడ్ లక్ష్యంగా యునైటెడ్ కింగ్డమ్ పలు ఆంక్షలు విధించింది. పుతిన్ ప్రభుత్వ ఆదాయ వనరులను దెబ్బతీసేందుకు యూకే ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు యూకే ఫారెన్, కామన్వెల్త్ అండ్ డెవలప్మెంట్ ఆఫీస్, యూకే ట్రెజరీ శాఖ సంయుక్తంగా చర్యలు చేపట్టింది. అలాగే చైనాలోని నాలుగు ఆయిల్ టర్మినల్స్,44ట్యాంకర్లపైనా ఆ ఆంక్షల ప్రభావం ఉంటుంది.

# అమెరికా రక్షణమంత్రి విమానం అత్యవసర ల్యాండింగ్!

అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ విమానం యూకేలో అత్యవసరంగా ల్యాండ్ అయ్యింది. విమానం విండ్ షీల్డ్ పగుళ్లు ఏర్పడటంతో ఈ ఘటన చోటుచేసుకున్నట్టు తెలుస్తోంది. బ్రస్సెల్స్‌లో నాటో రక్షణ మంత్రుల సమావేశంలో హెగ్సెత్ పాల్గొన్నారు. అక్కడినుంచి ఆయన తిరిగి అమెరికాకు వస్తుండగా ఇది జరిగింది. ఈ విషయాన్ని పెంటగాన్ కూడా ధ్రువీకరించింది. హెగ్సెత్ సహా విమానంలోని వారంతా సురక్షితంగా ఉన్నారని పెంటగాన్ ప్రతినిధి సీన్ పార్నెల్ పేర్కొన్నారు. ఇదిలాఉండగా.. నాటో సమావేశంలో ఉక్రెయిన్‌పై దూకుడుగా వ్యవహరిస్తున్న రష్యాకు హెగ్సెత్ కీలక హెచ్చరికలు చేశారు. మాస్కో దూకుడు ఇలాగే కొనసాగితే అమెరికా, దాని మిత్రదేశాలతో కలిసి దానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఉక్రెయిన్ రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేయడంపై కూటమి దృష్టి సారిస్తుందన్నారు.

# పాక్-అఫ్గాన్‌ల తాత్కాలిక కాల్పుల విరమణ

పాకిస్థాన్- అఫ్గానిస్థాన్ సరిహద్దుల్లో మరోసారి ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. ఇరు దేశాల బలగాలు బుధవారం పలుచోట్ల పరస్పరం దాడులకు పాల్పడ్డాయి. ఘర్షణల్లో 40మందికిపైగా అఫ్గాన్ తాలిబన్లను హతమార్చామని పాక్ సైన్యం వెల్లడించింది. అనంతరం- ఇరు దేశాలూ 48 గంటలపాటు (బుధవారం సాయంత్రం 6 గంటల నుంచి) కాల్పుల విరమణను ప్రకటించాయి. తాలిబన్ల వినతి మేరకు తాత్కాలిక కాల్పుల విరమణను ప్రకటించినట్టు పాక్ చెప్పగా.. పాక్ విన్నపం మేరకే తాము అంగీకరించామని తాలిబన్లు వెల్లడించడం గమనార్హం. బలోచిస్థాన్ ప్రావిన్సులో నాలుగుచోట్ల తాలిబన్లు ఎలాంటి కవ్వింపులు లేకుండా తొలుత దాడులకు తెగబడ్డారని, సామాన్యులనూ లక్ష్యంగా చేసుకున్నారని పాక్ సైన్యం తెలిపింది. ప్రతిగా తాము జరిపిన దాడుల్లో 20మంది వరకూ తాలిబన్లు హతమయ్యారని, పలువురు గాయపడ్డారని వెల్లడించింది. ఈ ఘర్షణల్లో నిషేధిత తెహ్రీక్-ఎ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ముష్కరుల ప్రమేయం కూడా ఉన్నట్టు అనుమానాలు వ్యక్తం చేసింది. అఫ్గాన్ భూభాగంలోని పాక్-అఫ్గాన్ స్నేహద్వారాన్ని తాలిబన్లు ధ్వంసం చేశారని పేర్కొంది. సరిహద్దుల్లో మరికొన్నిచోట్ల కూడా వారు జరిపిన దాడులను తాము దీటుగా తిప్పికొట్టామని.. ఎనిమిది అఫ్గాన్ సరిహద్దు పోస్టులను ధ్వంసం చేశామని వివరించింది. ఈ ఘర్షణల్లో దాదాపు మరో 20మందికి పైగా తాలిబన్లు మరణించారని తెలిపింది.

**కరాచీ శివార్లలో ఘర్షణలు**

కరాచీ శివార్లలోని అఫ్గాన్ బస్తీ అనే గ్రామంలో పాక్ పోలీసులు బుధవారం పలు ఇళ్లను కూల్చివేశారు. ఈ సందర్భంగా నిరసనకారులు, పోలీసుల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. దాదాపు 40 ఏళ్ల కిందట అఫ్గాన్‌నుంచి వలస వచ్చినవారు ఈ గ్రామంలో ఇళ్లు నిర్మించుకున్నారని.. వారిలో అత్యధికులు ఇప్పుడు పాక్‌ను వీడటంతో కూల్చివేతలు చేపట్టామని పోలీసులు తెలిపారు.

# ఆసీస్ టూర్‌లో విజృంభణే!

## - కోహ్లీ పోస్ట్‌పై అభిమానుల విశ్లేషణ



టీ20లు, టెస్టులకు వీడ్కోలు పలికి వన్డేలు మాత్రమే ఆడుతున్న స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి మళ్లీ తన ఆటతో అభిమానులను అలరించేందుకు సిద్ధమవుతున్నాడు. ఈ నెల 19 నుంచి ఆస్ట్రేలియాతో జరగనున్న మూడు వన్డేల సిరీస్‌కు కోహ్లి ఎంపికయ్యాడు. ఇప్పటికే భారత జట్టుతో కలిసి ఆస్ట్రేలియాకు చేరుకున్నాడు. 2027లో జరిగే వన్డే ప్రపంచకప్ ఆడాలని కోరుకుంటున్న విరాట్‌కు ఈ సిరీస్ చాలా కీలకమైనదని రవిశాస్త్రి లాంటి మాజీలు అభిప్రాయపడ్డారు. ఇందులో విఫలమైతే కోహ్లి వన్డేలకూ రిటైర్మెంట్ ప్రకటించే అవకాశాలు లేకపోలేదని ప్రచారం జరుగుతోంది. మైదానంలో దూకుడుకు పర్యాయ పదంగా నిలిచే కోహ్లీకి త్వరలో జరగనున్న ఆస్ట్రేలియా వన్డే టూర్ అత్యంత కీలకం అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ నేపథ్యంలో కోహ్లీ చేసిన భావోద్వేగ పూరిత ట్వీట్ ప్రస్తుతం సంచలనంగా మారింది. అభిమానులో వ్యక్తిగత విషయాలను పెద్దగా పంచుకోని కోహ్లీ తను ప్రస్తుతం ఎదుర్కొంటున్న సంఘర్షణపై నెట్టింట కీలక వ్యాఖ్యలు చేశారు. దీంతో, ఇది ప్రస్తుతం వైరల్‌గా మారింది. అభిమానుల నుంచి పెద్ద ఎత్తున స్పందన వస్తోంది. వైఫల్యానికి తాను ఇచ్చే నిర్వచనంపై కోహ్లీ ఈ పోస్టు పెట్టాడు. 'ఓటమిని అంగీకరించినప్పుడే నిజమైన వైఫల్యం' అని కామెంట్ చేశాడు. తనలో భావోద్వేగాల తీవ్రత ఎంతగా ఉందో చెప్పుకొచ్చాడు. దీంతో, ఈ పోస్టుకు జనాల నుంచి పెద్ద ఎత్తున స్పందన వచ్చింది. అనేక మంది కోహ్లీకి మద్దతుగా నిలిచారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో పెట్టిన ఓ పోస్టు వైరల్ అవుతోంది. కోహ్లీ ఈ పోస్టు పెట్టిన కొద్దిసేపటికే వేల కొద్దీ లైకులు, కామెంట్స్ వచ్చిపడ్డాయి. కింగ్ కోహ్లీకి అండగా నిలుస్తూ ఫ్యాన్స్ పలు కామెంట్స్ చేశారు. పోరాటం మానొద్దని పిలుపునిచ్చారు. గతంలో జట్టు క్లిష్ట సమయాల్లో అతడు ప్రదర్శించిన పోరాటపటిమ, నాయకత్వ దక్షతను గుర్తు చేసుకున్నారు. 2027వన్డే ప్రపంచకప్ ట్రోఫీని కోహ్లీ లేవనెత్తాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఆస్ట్రేలియాలో కోహ్లీ విజృంభించేందుకు డిసైడ య్యాడని అభిమానులు చెబుతున్నారు. ఇందుకు తాజాగా ట్వీట్ నిదర్శనమని కామెంట్ చేస్తున్నారు.

రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ 2027 వన్డే ప్రపంచకప్ లో ఆడాలనే పట్టుదలతో ఉన్నారనే విషయం అందరికీ తెలిసిందే. కానీ ఆ టోర్నీలో ఆడిస్తామనే గ్యారెంటీ మాత్రం వాళ్లకు దక్కట్లేదు. టీమ్ ఇండియా కోచ్ గంభీర్ కూడా వాళ్ల భవిష్యత్తుపై స్పష్టత ఇవ్వడానికి నిరాకరించాడు. ప్రపంచకప్ నకు ఇంకా 2.5 ఏళ్ల సమయముందని, వర్తమానంపై దృష్టి పెట్టడం అవసరమన్నాడు. 50 ఓవర్ల ప్రపంచకప్ నకు ఇంకా రెండున్నరేళ్ల సమయం ఉంది. వర్తమానంలో ఉండడం చాలా ముఖ్యం. వాళ్లిద్దరూ నాణ్యమైన ఆటగాళ్లు. ఆస్ట్రేలియా పర్యటనలో వాళ్ల అనుభవం జట్టుకు ఎంతో ఉపయోగపడుతుంది. రోహిత్, కోహ్లి అక్కడ విజయవంతమవుతారని ఆశిస్తున్నా అని గంభీర్ తెలిపాడు.

ఇక వన్డేల్లో అత్యధిక సెంచరీలతో నిలిచిన కోహ్లి అత్యధిక పరుగులు చేసిన రెండో క్రికెటర్‌గా నిలిచాడు. 57.88 సగటుతో 14,181 పరుగులు చేశాడు. 93 స్ట్రైక్ రేటుతో 51 సెంచరీలు, 74 అర్ధశతకాలతో తన సత్తా చాటాడు. ఇక ఆస్ట్రేలియాలో ఆడిన 29 వన్డేల్లో కోహ్లి 1327 పరుగులు చేశాడు. వన్డేల్లో ఆస్ట్రేలియాపై అతడి బెస్టు స్కోరు 133.

# ఆసీస్‌తో తొలి వన్డే..
# రోహిత్ ఖాతాలో అరుదైన ఘనత



ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌లో భారత స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ అరుదైన ఘనత అందుకోనున్నాడు. కంగారూలతో భారత్ ఈ నెల 19 నుంచి మూడు వన్డేలు, 29 నుంచి ఐదు టీ20లు ఆడనుంది. ఇప్పటికే వన్డే జట్టు ఆస్ట్రేలియాకు చేరుకుంది. పెర్త్‌లో తొలి వన్డే జరగనుంది. హిట్ మ్యాన్ అంతర్జాతీయ కెరీర్ లో ఇది 500వ మ్యాచ్. ఇప్పటివరకు భారత్ తరపున నలుగురు మాత్రమే ఈ ఫీట్ సాధించారు. సచిన్ టెండూల్కర్ (664), విరాట్ కోహ్లి (550, ఎంఎస్ ధోనీ (535), రాహుల్ ద్రవిడ్ (504) ఐదు వందలకు పైగా మ్యాచ్‌లు ఆడారు. తాజాగా ఈ జాబితాలో రోహిత్ చేరబోతున్నాడు. ఇప్పటివరకు ఇతను 67 టెస్టులు, 273 వన్డేలు, 159 టీ20లు ఆడాడు.

**ఆస్ట్రేలియా, భారత్ వన్డే సిరీస్ షెడ్యూల్..**

తొలి వన్డే.. అక్టోబర్ 19 (పెర్త్)
రెండో వన్డే.. అక్టోబర్ 23 (అడిలైడ్)
మూడో వన్డే.. అక్టోబర్ 25 (సిడ్నీ)

వన్డే మ్యాచ్లన్నీ భారత కాలమానం ప్రకారం ఉదయం 9 గంటలకు మొదలవుతాయి.

ఆసీస్ వన్డేలకు భారత జట్టు: శుభ్మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్, నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, సిరాజ్, అర్షదీప్, ప్రసిద్ధ కృష్ణ, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), యశస్వి జైస్వాల్.

# ఐసీసీ ప్లేయర్ ఆఫ్‌ది మంత్‌గా టీమిండియా బ్యాటర్లు

### - అభిషేక్ శర్మ, స్మృతి మంధానకు అవార్డులు





టీమిండియా విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ, భారత మహిళల స్టార్ ప్లేయర్ స్మృతి మంధానకు 'ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డులు దక్కాయి. సెప్టెంబర్ నెలలో ఉత్తమ ప్రదర్శన కనబర్చినందుకు ఈ ఇద్దరి ప్లేయర్లకు ఈ అవార్డులు వచ్చాయి. దుబాయ్ వేదికగా జరిగిన ఆసియా కప్ 2025 టోర్నీలో అభిషేక్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగిన విషయం తెలిసిందే. ఆసియా కప్ 2025 టోర్నీలో 7 మ్యాచ్‌లు ఆడిన అభిషేక్ శర్మ 200 స్ట్రైక్‌రేట్, 44.58 సగటుతో 314 పరుగులు చేశాడు. అంతేకా ఆ టోర్నీలో ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డ్ అందుకున్నాడు. అతని అద్భుత బ్యాటింగ్ తో ఈ టోర్నీలో టీమిండియా ఓటమి అనేది లేకుండా విజేతగా నిలిచింది. అలానే ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో అభిషేక్ శర్మ వరల్డ్ నెంబర్ వన్ టీ20 బ్యాటర్‌గా కూడా కొనసాగుతున్నాడు. అభిషేక్ శర్మ పాటు ఈ టోర్నీలో అత్యధిక వికెట్లు తీసిన కుల్దీప్ యాదవ్ కూడా ఈ అవార్డ్ రేసులో నిలిచాడు. జింబాబ్వే ప్లేయర్ బ్రియాన్ బెన్నెట్ కూడా పోటీ పడగా.. అభిషేక్ శర్మనే ఈ అవార్డ్ వరించింది. అభిషేక్ శర్మ కెరీర్‌లో ఇదే తొలి ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డ్ కావడం గమనార్హం.

ఇక మహిళల విభాగంలో స్మృతి మంధాన కూడా ఆస్ట్రేలియాతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో అద్భుత ప్రదర్శన కనబర్చింది. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో 58, 117, 125 పరుగులతో సత్తా చాటింది. ఈ సిరీస్‌లో మంధాన 50 బంతుల్లోనే సెంచరీ బాది ఆకట్టుకుంది. మంధానతో పాటు సౌతాఫ్రికా బ్యాటర్ టాజ్మిన్ బ్రిట్స్, పాకిస్థాన్ ప్లేయర్ సిద్రా అమీన్ రేసులో నిలవగా మంధాననే ఈ అవార్డ్ వరించింది.

# తగ్గిన ఐపీఎల్ బ్రాండ్ విలువ

ఇండియన్ ప్రీమియర్ లీగ్ కారణంగానే బీసీసీఐ ప్రపంచంలోనే అత్యంత ధనిక క్రికెట్ బోర్డుగా అవతరించగలిగింది. ఇదే సమయంలో ఇటీవల ఐపీఎల్ విలువలో భారీ క్షీణత కనిపించింది. వరుసగా రెండో ఏడాది కూడా ఈ టోర్నమెంట్ విలువ తగ్గింది. గతేడాదితో పోలిస్తే ఏకంగా రూ.6,600 కోట్ల తగ్గుదల కనిపించిందని క్రీడా నిపుణులు చెబుతున్నారు.

ఓ రిపోర్ట్ ప్రకారం.. 2026లో ఐపీఎల్ విలువ రూ.76,100 కోట్లుగా అంచనా వేశారు. గతేడాది ఐపీఎల్ విలువ రూ.82,700 కోట్లుగా ఉంది. అంటే గత సంవత్సరంతో పోలిస్తే ఐపీఎల్ విలువ రూ.6,600 కోట్ల మేర తగ్గింది. 2024లో హాట్‌స్టార్, వయాకామ్–18 విలీనం కారణంతోనే ఈ తగ్గుదల నమోదయిందని నివేదిక చెబుతోంది. ఆ రెండు సంస్థలు వేరుగా ఉన్నప్పుడు మార్కెట్‌లో ఉన్న పోటీ క్రికెట్ బోర్డుకు లాభదాయకంగా ఉండేది. కానీ ఇప్పుడు ఈ రెండు సంస్థలు కలిసిపోవడంతో అది ఐపీఎల్ విలువపై ప్రభావం చూపిందని నివేదిక పేర్కొంది.






# గుంటూరు కుర్రాడు షేక్ రషీద్ సెంచరీ

### - ఆంధ్ర 470, యూపీ 73/1
### - రంజీట్రోఫీ తొలిమ్యాచ్

రంజీ ట్రోఫీ తాజా సీజన్ తొలిమ్యాచ్‌ను ఆంధ్ర ఘనంగా ప్రారంభించింది. గుంటూరు కుర్రాడు షేక్ రషీద్ సెంచరీతో చెలరేగగా తొలి ఇన్నింగ్స్‌లో 470 పరుగులకు ఆలవుట్ అయింది. శ్రీకర్ భరత్ సెంచరీ (142) సెంచరీ సాయంతో తొలిరోజు 289/3తో నిలిచిన ఆంధ్ర రెండోరోజు గురువారం మరో 181 పరుగులు జోడించింది. షేక్ రషీద్ 136 పరుగులు చేశాడు. ఆట ముగిసే సరికి ఉత్తరప్రదేశ్ జట్టు వికెట్ నష్టానికి 73 పరుగులు చేసి ఇంకా 397 పరుగులు వెనుకబడి ఉంది.

**చెలరేగిన పాటిదార్**



కెప్టెన్ రజత్ పాటిదార్ అజేయ సెంచరీతో కదం తొక్కడంతో పంజాబ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో మధ్యప్రదేశ్ కీలకమైన తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సాధించింది. రెండోరోజు ఆట ముగిసేసరికి మధ్యప్రదేశ్ 305/6 స్కోరుతో నిలిచింది. అంతకుముందు పంజాబ్ జట్టు 232 పరుగులకు ఆలవుట్ అయింది. దీంతో మధ్యప్రదేశ్ 73 పరుగుల తొలిఇన్నింగ్స్ ఆధిక్యంలో కొనసాగుతోంది. పాటిదార్‌తో పాటు సరాన్ష్ జైన్ (2) క్రీజ్‌లో ఉన్నాడు. మధ్యప్రదేశ్ ఇన్నింగ్స్ హిమాన్షు మంత్రి (40), శుభమ్ శర్మకు (41) మంచి ఆరంభాలు లభించినా భారీ స్కోర్లుగా మలచలేకపోయారు. పాటిదార్‌కు ఫస్ట్ క్లాస్ క్రికెట్లో ఇది 16వ సెంచరీ. దేశవాళీ క్రికెట్లో పాటిదార్ గత కొంతకాలంగా అద్భుతమైన ఫామ్లో ఉన్నాడు. గత 8 ఇన్నింగ్స్ ల్లో అతను 3 సెంచరీలు, 3 అర్ధ సెంచరీలు చేశాడు.

**పోరాడుతున్న రాజస్థాన్**

ఛత్తీస్‌గఢ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో రాజస్థాన్ పోరాడుతోంది. దీపక్‌హుడా అజేయ సెంచరీతో రెండోరోజు ఆట ముగిసే సరికి 215/4తో నిలిచింది. దీపక్ హుడా (101), ముకుల్ చౌదరి (16) క్రీజులో ఉన్నారు. ఛత్తీస్‌గఢ్ తొలి ఇన్నింగ్స్ స్కోరు 332కు మధ్యప్రదేశ్ ఇంకా 117 పరుగులు వెనుకబడిఉంది. ఛత్తీస్‌గఢ్ బ్యాటర్లలో అజయ్ మండల్ (144), వాసుదేవ్ బరేత్ (59) రాణించారు.

**ఢిల్లీ భారీస్కోరు**

హైదరాబాద్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఢిల్లీ భారీస్కోరు సాధించింది. తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్ల నష్టానికి 529 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. రెండోరోజు ఆట ముగిసేపరికి హైదరాబాద్ 77/1తో నిలిచి ఇంకా 452 పరుగులు వెనుకబడి ఉంది. తన్మయ్ అగర్వాల్ (27), అనికేత్ రెడ్డి (11) క్రీజులో ఉన్నారు. అంతకు ముందు ఢిల్లీ బ్యాటర్లలో సనత్ సాంగ్వాన్ (211), ఆయుష్ దోసేజా (209) డబుల్ సెంచరీలు చేయటం విశేషం.

# మీసం మెలేస్తోన్న.. మీసాల పిల్ల!



చిరంజీవి, నయనతార జోడీగా దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న సాలిడ్ ఎంటర్టైనర్ -"మన శంకర వరప్రసాద్ గారు". మంచి బజ్‌వున్న సినిమానుంచి రీసెంట్‌గా వచ్చిన ఫస్ట్ సింగిల్ మరింత బూస్టప్ ఇచ్చిందని చెప్పాలి. మాజీ భార్యాభర్తల నడుమ సాగే రొమాంటిక్ మెలోడీ నెగిటివిటీకి అతీతంగా సెన్సేషనల్ చార్ట్ బస్టర్‌గా నిలిచింది.

దెబ్బకి ఈ సాంగ్ ఇప్పుడు ఇండియాలోనే నెంబర్ 1 స్థానంలో ట్రెండ్ అవుతూ దుమ్ము లేపుతుంది. పలు బాలీవుడ్ సాంగ్స్‌ని సైతం మించి మీసాల పిల్ల ఇపుడు యూట్యూబ్ మ్యూజిక్ ఛార్ట్స్‌లో నెంబర్1గా ట్రెండ్ అవుతుంది. మొత్తానికి అనిల్ రావిపూడి అనుకున్నట్టుగానే ఈ సాంగ్ కూడా పెద్ద రీచ్‌ని సొంతం చేసుకునేలా ఉందని చెప్పొచ్చు. ఇక చిత్రానికి భీమ్స్ సంగీతం అందిస్తుండగా.. సాహు గారపాటి నిర్మిస్తున్నారు. అలాగే వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో సినిమా నిలవబోతోంది.

# ‘ఆమె’ ఆరోగ్యమే.. మానవాళికి మహద్భాగ్యం!



బెర్లిన్‌లో నిర్వహించిన వరల్డ్ హెల్త్ సమ్మిట్- 2025లో ప్రసంగించిన తొలి భారతీయ నటిగా కృతిసనన్ నిలిచారు. ఈ వేదికపై ఆమె మాట్లాడుతూ.. మహిళల ఆరోగ్యంపై దృష్టిసారించాల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు. ప్రపంచ జనాభాలో దాదాపు సగం మంది మహిళలు ఉన్నప్పటికీ వారి వైద్యానికి సరిపడినన్ని నిధులు ఉండటం లేదన్నారు. మహిళల ఆరోగ్యంతోపాటు లింగ సమానత్వం కోసం అధికంగా పెట్టుబడులు పెట్టాల్సిన సమయం ఆసన్నమైందని అభిప్రాయపడ్డారు. మహిళల ఆరోగ్యమనేది తేలిగ్గా తీసుకునే అంశం కాదని, మానవాళి భవిష్యత్తుకు మూలస్తంభం లాంటిదని పేర్కొన్నారు.. ‘ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్ ఇండియాకు లింగ సమానత్వ గౌరవ రాయబారిగా కృతి సెప్టెంబరులో ఎంపికైన సంగతి తెలిసిందే. కృతి సినిమాల విషయానికొస్తే., కోలీవుడ్ హీరో ధనుష్ సరసన ఆమె నటించిన సినిమా ‘తేరే ఇష్క్ మే’. ఈ ప్రేమకథా చిత్రం నవంబరు 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. షాహిద్ కపూర్‌తో కలిసి కృతి నటిస్తున్న ‘కాక్‌టెయిల్-2’ వచ్చే ఏడాది విడుదల కానుంది.

# డార్లింగ్ బర్త్‌డేకే ఫస్ట్ లుక్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం నటిస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న పీరియాడిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇప్పటికే శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఇక ఈ సినిమాలో ప్రభాస్ సరికొత్త లుక్‌తో ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసేందుకు రెడీ అవుతున్నాడు. అయితే, ఈ సినిమాకు సంబంధించిన అప్డేట్ ఎప్పుడెప్పుడు వస్తుందా అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక దీనికి సంబంధించి దర్శకుడు హను రాఘవపూడి తాజాగా ఓ ఇంట్రెస్టింగ్ కామెంట్ చేశారు. ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ అనౌన్స్‌మెంట్ ఎంతో స్పెషల్ అయిన ప్రభాస్ బర్త్ డే కానుకగా రాబోతున్నట్టు ఆయన వెల్లడించారు. అదే రోజు ఈ సినిమా టైటిల్‌తోపాటు ఫస్ట్ లుక్ కూడా రిలీజ్ చేస్తారనే టాక్ వినిపిస్తోంది. ఈ సినిమాలో ఇమాన్వి హీరోయిన్‌గా నటిస్తుండగా విశాల్ చంద్రశేఖర్ సంగీతాన్ని అందిస్తున్నాడు. ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో ప్రొడ్యూస్ చేస్తున్నారు.

# ‘అనుమతి కావాలంటే.. రూ.60కోట్లు డిపాజిట్ చేయండి’



*విదేశీ పర్యటనకు వెళ్లడానికి అనుమతి కోరుతూ శిల్పాశెట్టి దంపతులు బాంబే హైకోర్టులో ఇటీవల పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఆ పిటిషన్‌ను వారు విత్‌డ్రా చేసుకున్నారు. ఓ వ్యాపారవేత్తను రూ.60 కోట్లమేర మోసం చేసిన కేసులో శిల్పాశెట్టి, ఆమె భర్త రాజ్‌కుంద్రా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. వీరికి ముంబయి పోలీసుల ఆర్థిక నేరాల విభాగం లుకౌట్ నోటీసులు (ఎల్ఓసీ) కూడా జారీ చేసింది. దాన్ని కొట్టివేయాలని కోరుతూ.. వృత్తిపరంగా విదేశాలకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలంటూ కొన్ని రోజుల క్రితం పిటిషన్ దాఖలు చేయగా కోర్టు తిరస్కరించింది. ఒకవేళ దేశం విడిచి వెళ్లాలంటే ముందు రూ.60 కోట్లు డిపాజిట్ చేయాల్సిందేనని స్పష్టం చేసింది. ఈ క్రమంలో పిటిషన్ విత్‌డ్రా చేసుకున్నారు.*



# కాంతార.. కొత్త ట్రైలర్

హిట్ మూవీ ‘కాంతార’కు ప్రీక్వెల్గా తెరకెక్కి ఆ చిత్రానికి మించిన విజయం అందుకుంది ‘కాంతార చాప్టర్ 1’. అక్టోబరు 2న బాక్సాఫీసు ముందుకొచ్చిన సినిమా 12 రోజుల్లో రూ.675 కోట్లకుపైగా కలెక్షన్లు రాబట్టింది. దీపావళిని పురస్కరించుకుని కొత్త ట్రైలర్‌ను చిత్ర బృందం గురువారం విడుదల చేసింది. సినిమాలోని పలు కీలక సన్నివేశాలతో రూపొందించిన ట్రైలర్ ఆద్యంతం ఆసక్తిగా సాగింది. స్వీయ దర్శకత్వంలో రిషబ్ శెట్టి హీరోగా నటించిన సంగతి తెలిసిందే.

యాక్టర్ కమ్ డైరెక్టర్ రిషబ్‌శెట్టి తనదైన రీతిలో సినిమాను తెరకెక్కించిన తీరుకు ప్రేక్షకులు పట్టం కడుతున్నారు.

ఇక సినిమా బాక్సాఫీస్ దగ్గర రీసౌండ్ చేస్తూ భారీ వసూళ్లను రాబడుతోంది.

సినిమాలో రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటించగా అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందించాడు. హొంబలే ఫిల్మ్స్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో ప్రొడ్యూస్ చేశారు.



# అంతకుమించి.. ఎపిక్!?

ప్రభాస్ హీరోగా దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి సృష్టించిన సెన్సేషనల్ పాన్ ఇండియా హిట్స్ బాహుబలి చిత్రాలు రెండూ కలిపి ‘బాహుబలి ది ఎపిక్’గా రిలీజ్‌కి రానుండటం తెలిసిందే. రీరిలీజ్‌లో కూడా బాహుబలి మళ్లీ కొత్త రికార్డులు సెట్ చేసేలా ఉందన్న మాట వినిపిస్తోంది. లేటెస్ట్‌గా యూఎస్ మార్కెట్‌లో బుకింగ్స్ ఓపెన్ చేయగా అక్కడ సెన్సేషనల్ స్టార్ట్‌ని సినిమా అందుకున్నట్టు సమాచారం. ఇంకా చాలా సమయం ఉన్నప్పటికీ ఆల్రెడీ లక్ష డాలర్ల గ్రాస్ దగ్గరకి సినిమా దూసుకెళ్తోంది. దీంతో ఇదివరకు ఉన్న రీరిలీజ్ చిత్రాలు తాలూకా లైఫ్ టైం వసూళ్ల ఈ చిత్రం చాలా ముందే క్రాస్ చేసేసేలా ఉందని చెప్పాలి. ఇక ఈ రికార్డుల పరంపర ఎక్కడ ఆగుతుందో చూడాల్సిందే. అక్టోబర్ 31న ఈ సినిమా భారీగా రిలీజ్ కాబోతుంది.

# మళ్లీ.. ఎన్టీఆర్ వద్దకే



టాలీవుడ్‌లో మోస్ట్ పవర్ఫుల్ వాయిస్ కలిగిన స్టార్ హీరోల్లో మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ ఒకరు. ఎన్టీఆర్ గొంతుతో ఏదన్నా గ్లింప్స్ లేదా టీజర్‌లాంటివి వస్తే వాటికి మంచి రెస్పాన్స్ వస్తుంది. ఇలా కొన్నాళ్ల కితం సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ “కింగ్డమ్” కోసం తారక్ వాయిస్ ఓవర్ అందించగా దానికి సాలిడ్ రెస్పాన్స్ వచ్చింది. యాదృచ్చికం అనుకోవాలి.. ‘సామ్రాజ్య’ సినిమా కోసం తారక్ తన వాయిస్ ఓవర్ అందించనున్నట్టుగా దాదాపు కన్ఫర్మ్ అయ్యింది. నిజానికి కింగ్డమ్ చిత్రానికి అనుకున్న మరో టైటిల్స్‌లో సామ్రాజ్యం కూడా ఒకటి. హిందీలో కూడా ‘సామ్రాజ్య’ పేరితే విడుదలైంది. మళ్లీ సామ్రాజ్యం టైటిల్‌తో రానున్న సినిమా తారక్‌ని వెతుక్కుంటూ రావడం ఇంట్రెస్టింగ్‌గా మారింది. సామ్రాజ్యం సినిమా ఎవరిదో కూడా కాదు. కోలీవుడ్ సెన్సేషనల్ దర్శకుడు వెట్రిమారన్, హీరో శింబు కలయికలో అనౌన్స్ చేసిన క్రేజీ ప్రాజెక్ట్ అర్సన్‌కి తెలుగు వెర్షన్ అట. ఇక తారక్ వాయిస్ ఓవర్‌లో రానున్న ప్రోమో అక్టోబర్ 17 ఉదయం 10 గంటల 7 నిమిషాలకి వదులుతున్నారట.

# పెద్ది.. ఫస్ట్ సింగిల్ ఎప్పుడు?



గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ హీరోగా జాన్వీకపూర్ హీరోయిన్‌గా దర్శకుడు బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న చిత్రమే పెద్ది. మంచి హైప్‌వున్న సినిమానుంచి ఇపుడు అంతా ఫస్ట్ సింగిల్ ట్రీట్ కోసం ఎదురు చూస్తున్నారు. అయితే ఈ సాంగ్‌పై లేటెస్ట్‌గా దర్శకుడు బుచ్చిబాబు సానా హింట్ ఇవ్వడం జరిగింది. ఈ సాంగ్ ఒక రొమాంటిక్ నెంబర్‌గా రానున్నట్టు తెలిపారు. ఇదివరకే ఇలాంటి సాంగ్‌నే మేకర్స్ వదిలే ఛాన్స్ ఉన్నట్టుగా టాక్ వినిపించిన సంగతి తెలిసిందే. సో ఫైనల్‌గా ఇదే రానుందని ఇప్పుడు దర్శకుడు కూడా కన్ఫర్మ్ చేసాడు. దీనితో ఎగ్జైట్‌మెంట్ డబుల్ అయ్యింది. కానీ సాంగ్ ఎప్పుడు విడుదలవుతుంది అనేది ఆసక్తిగా మారింది. ప్రస్తుతం దీపావళి పండుగ కనిపిస్తుంది కానీ ఇప్పుడే వస్తుందా? లేక తర్వాత వస్తుందా? అనేది మాత్రం ఇంకా క్లారిటీ రావాల్సి ఉంది.